మంత్రి ఎర్రబెల్లికి కొత్త ఓటర్ స్లిప్పు అందజేత



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో బుధవారం పంచాయతీరాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మంత్రి స్వగృహంలో స్థానిక బీఎల్‌వో మేడిశెట్టి కరుణాకర్ కొత్త ఎపిక్ నెంబర్‌తో ఉన్న ఓటర్ స్లిప్పు ను అందించారు. గతంలో 14నెం బర్లు ఉన్న ఎపిక్ నెంబరు ప్రస్తుతం ఎన్ని కల నియమావళి అనుసరించి పది నెంబర్లు గా మార్చబడిన సంద ర్భంగా కొత్త ఓటర్ స్లిప్పును అందించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

గురువారం | అక్టోబర్ 19, 2023 | www.navatelangana.com


దుస్సకుంటలో గుర్రపు డెక్క తొలగింపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

సద్దుల బతుకమ్మ పండుగ నేపథ్యంలో 19వ డివిజన్ పరిధిలోని ఎస్సార్‌నగర్ సమీపంలోని దుస్సకుంటలో బుధవారం గుర్రపు డెక్క ఆకులను కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ఆధ్వర్యంలో తొలగించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ ఓని స్వర్ణలతభాస్కర్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలలో చివరిరోజైన సద్దుల బతుకమ్మ పండగరోజు బతుకమ్మలను నిమజ్జనం చేయుటకు దుస్సకుంటలోని గుర్రపు డెక్క ఆకులను, వ్యర్థ పదార్థాలను తొలగించినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని బతుకమ్మ ఉత్సవాలకు అన్ని విధాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సద్దుల బతుకమ్మ కమిటీ అధ్యక్షుడు పల్లకొండ హరి కుమార్, గణిపాక సుధాకర్, పద్మ గంగాధర్, వేముల నాగరాజు, దేవర ప్రసాద్, ఓని నారాయణ, జంగాలపల్లి రాజు, నల్లగొండ వినోద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ జిల్లాలో 'సిట్టింగ్'లకు 'నిఘా'తో ఫిట్టింగ్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

జనగామ జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్‌లుగా చేసినా వారి కదలికలపై నిరంతరం బీఆర్‌ఎస్ పార్టీ నిఘా విధించినట్లు ప్రచారం జరుగుతుంది. జనగామలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి బదులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చింది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు బదులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి పార్టీ టికెట్ ఇచ్చింది. ఈ రెండు నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లతో ఇబ్బందులు వుండొద్దని సీఎంకేసీఆర్ 'ముత్తిరెడ్డి' కి ఆర్టీసి ఛైర్మన్ పదవినివ్వగా, డాక్టర్ టి. రాజయ్యకు రైతుబంధుసమితి అధ్యక్షుడిని చేశారు. అక్కడవరకు బాగానే వున్నా ఈ ఇద్దరు ఎమ్మెల్యే ప్రతి కదలికలపై నిఘా విధించడం చర్చనీయాంశంగా మారింది. పార్టీఅభ్యర్థులకు సహాయ నిరాకరణ చేస్తే ఈ రెండు నియోజకవర్గాల్లో పార్టీకి ఇబ్బంది కరమైన పరిస్థితులు తప్పవు. ఈ క్రమంలో వారిద్దరిపై నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితి చేయిదాటకుండా జాగ్రత్తపడుతున్నట్లు తెలుస్తుంది.

జనగామ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేల కదలికలపై నిరంతరం నిఘా పెట్టడం బీఆర్‌ఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జనగామ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చివరి వరకు పార్టీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. జనగామ నియోజకవర్గం అభ్యర్థిని ప్రకటించకుండా చాలా కాలం పెండింగ్‌లో పెట్టి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, హరీశ్‌రావులు 'ముత్తిరెడ్డి'తో సంప్రదింపులు జరిపి వ్యవహారం కొలిక్కి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఎట్టకేలకు జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ప్రకటించారు. ఈ వ్యవహారం కొలిక్కి రాగానే మంత్రులు హరీశ్‌రావు, దయాకర్‌రావు, 'పల్లా', 'ముత్తిరెడ్డి' కలిసి జనగామకు చేరుకొని ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో మనస్ఫూర్తిగా 'పల్లా'కు సహకరించనున్నట్లు 'ముత్తిరెడ్డి' ప్రకటించారు. ఈ క్రమంలో 'పల్లా', 'ముత్తిరెడ్డి' కాళ్లు మొక్కి ఆశీస్సులు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను పరిష్కరించడంలో భాగంగా సీఎం కేసీఆర్ 'ముత్తిరెడ్డి'కి ఆర్టీసి ఛైర్మన్ పదవిని ఇచ్చారు. ఎన్నికల షెడ్యూల్ రానుందని తెలియగానే వెంటనే 'ముత్తిరెడ్డి' ఆర్టీసి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతా బాగానే వున్నా 'ముత్తిరెడ్డి'పై పార్టీ అధిష్టానానికి పూర్తిగా నమ్మకం కలుగడం లేదని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. ఈ క్రమంలోనే 'ముత్తిరెడ్డి' కదలికలపై నిఘాపెట్టినట్లు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పరిస్థితి ఇదే మాదిరిగా వుంది. 'తాటికొండ' సైతం చివరి నిమిషం వరకు పార్టీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. ఇక్కడ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేరును అభ్యర్థిగా ప్రకటించడంతో 'తాటికొండ' తీవ్రంగా విలపించిన విషయంవిధితమే. ఈ క్రమంలో నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడానికి ఈ ఇద్దరు నేతల మధ్య విభేధాలను పరిష్కరించే బాధ్యతను తీసుకున్న మంత్రి కేటీఆర్ ఆ ఇద్దరితో రాజధానిలో చర్చలు జరిపారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య సయోధ్యను కుదిర్చారు. 'తాటికొండ'కు రైతుబంధు సమితిఅధ్యక్ష పదవిని ఇచ్చారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో వెంటనే 'తాటికొండ' అధ్యక్ష పదవిని స్వీకరించారు. అయినా పలు సందర్భాల్లో 'తాటికొండ' భిన్న స్వరాలు వినిపించడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

అడుగడుగునా నిఘా..

జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్యలు పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారా ? లేదా ? అన్న సందేహాలు పార్టీ వర్గాల్లో నెలకొంది. ఈ క్రమంలో ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేల కదలికలపై నిఘా పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సింగాపురం ఇందిరా, 'తాటికొండ'కు సమీప బంధువు కావడంతో సందేహాలకు తావిచ్చింది. ఇదిలావుంటే 'కడియం'కు 'తాటికొండ' వర్గం మనస్ఫూర్తిగా పని చేస్తుందా ? లేదా ? అన్న అనుమానాలున్నాయి. 'తాటికొండ' సామాజిక వర్గం ఈసారి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జరిగిన అన్యాయం పట్ల రగిలిపోతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

ఇదిలావుంటే జనగామలోనూ 'ముత్తిరెడ్డి' స్వతహాగా 'పల్లా'కు సహకరిస్తాడా ? అన్నది అనుమానమేనని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చిన నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తుంది.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ-దుగ్గొండి



రాబోయే శాసనసభ ఎన్నికలలో రాజకీయ పార్టీల నాయకులు, పలువురు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని సీఐ కిషన్ హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల పట్ల రాజకీయ నాయకులతో ఎస్సై జక్కుల పరమేష్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ కిషన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమావళికి అనుగుణంగా మెదలాలన్నారు. దుగ్గొండి సీఐ కిషన్ మాట్లాడుతూ అన్నిపార్టీల నాయకులు గ్రామానికి ఒక్కోపార్టీ నుండి ముగ్గురిని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బైండోవర్ చేస్తామని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో పోస్టు చేసేటప్పుడు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయద్దని నిబంధనలకు విరుద్ధంగా పోస్టు చేసిన వ్యక్తిపై, గ్రూపు అడ్మిన్‌పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై విజయ్‌కుమార్, సిబ్బంది రాకేష్ గౌడ్, రాజశేఖర్, బీఆర్‌ఎస్, కాంగ్రెస్,బీజేపీ, సీపీఎంల రాజకీయ నేతలు పాల్గొన్నారు.

దివ్యాంగుడి ఉపాధికి విద్యఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని అలంఖానిపేటలకు చెందిన దివ్యాంగుడైన భూక్య మోహన్ చిరువ్యాపారం కోసం విద్యఫౌండేషన్ సహకార మందించి జీవనోపాధి చూపించారు. విద్యఫౌండేషన్ స్వచ్చంద సంస్థ సహకారంతో మండలంలోని అలంఖానిపేటలో నివసిస్తున్న నిరుపేద, అనాథ, దివ్యాంగుడైన భూక్య మోహన్ కు జీవనోపాధి కోసం రూ.20 వేలతో టీ, టిఫిన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి సంస్థ గౌరవ సలహాదారులు లయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు, వ్యవస్థాపకులు బిల్ల మహేందర్లు, సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మిరవి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్‌తో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యావంతుడైన మోహన్‌కు తల్లిదండ్రులు లేకపోవడం, నిరుద్యోగంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న ఫౌండేషన్ టీ, టిఫిన్ సెంటర్‌ను ఏర్పాటుచేసి అతడికి జీవనోపాధి కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు మహ్మద్ రఫి, ముప్పాళ్ళ కరుణశ్రీ, గజ్జల స్వరూపరాణి, కె. అనితరాణి, కార్తీకరాజు, విష్ణుమూర్తి, రాయుడు, అశోక్ పాల్గొన్నారు.

అరూరిని అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేష్‌ను ఈ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం మండలం లోని చెరువు కొమ్ము తండా గ్రామపంచాయతీలో 100 ఓట్లకు ఒక ఇన్చార్జి, బూత్ కన్వీనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఇంటి ఇంటి గడప గడపకు వెళ్లి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ద్రోనికి కొమరయ్య, సర్పంచ్ దేశిరామ్ నాయక్, ధరావత్ బద్రు, సపావట్ రమేష్ నాయక్, బూత్ కన్వీనర్లు బానోత్ శీను, ధరావత్ చంద్రు నాయక్, ధరావత్ బాలాజీ, దరావత్ బాలు, బానోతు వీరన్న, బానోతు ఈరు,ధరావత్ రవీందర్, లావుడియా రవి, ధరావతు వెంకన్న యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించాలని బుధవారం మండల కేంద్రంలో అలాగే మండలంలోని అన్నారం షరీఫ్ లో అవగాహన కార్య క్రమాలు నిర్వహించా రు. ఈ ఏడీఈ చంద్రమౌళి మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు చెల్లించడానికి ఎక్కడికో వెళ్లి ప్రాయా సాలకు గురికాకుండా బిల్లులుఆన్‌లైన్ ద్వారా చెల్లింపు సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్‌ఎస్‌లోకి చేరిక

నవతెలంగాణ-ఐనవోలు

మండలం కొండపర్తికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్‌ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నివాసం వద్ద బిఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కండువా కప్పిన వారిలో మేరుగు రవీందర్,ఇల్లందుల వీరస్వామి, ఇల్లందుల కొమురయ్య, కట్కూరు మాధుకర్, తాళ్లపల్లి మనోహర్‌జోషీ, జీడీస్వామి, కట్కూరి రాజేష్, జీడీ పద్మ,తాళ్ళపల్లి నిరంజన్,కట్కూరి కుమారస్వామి,మాదాసు కుమార్, తదితరులకు కండువా కప్పిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజమణిబెన్సన్, పిట్టల సుధీర్, సత్తిరెడ్డి, శేఖర్, శ్యామ్, అరుణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీ హోమం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన అమ్మవారికి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నాలుగవ రోజు ప్రత్యేక పూజలు సాగాయి. అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వరంగల్ భద్రకాళి దేవస్థాన వేద పండితులు పరిత్రన్ శర్మ, చతుర్వేదుల అచ్యుత శర్మ ఆధ్వర్యంలో అర్చకులు బివియన్ శాస్త్రి, శ్రవణ్ శాస్త్రి పర్యవేక్షణలో ప్రతిష్టాత్మకమైన చండీహోమ క్రతువు నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు దేవి సప్తశతి పారాయణం అనంతరం పంచసూక్తములతో భవనం రుద్ర సహిత చండీ హోమం చేశారు. వేద పండితులు విశ్వనాథ శర్మ, గోపాలకృష్ణమూర్తి శర్మ,భాను ప్రకాష్ శర్మ, సురేష్ శర్మ, వరప్రసాద్, సహజ యోధన్‌శాస్త్రి, ప్రత్యేక సాయిరాం,సాయి రుగ్వేష్, డింగరి పవన్ కుమార్, విగ్రహ దాదా దోర్నాల ధర్మారెడ్డి వెంకటరమణ దంపతులు, శ్రీరామలింగేశ్వర సేవా సమితి బాధ్యతలు అనంతుల మురళీధర్, గన్ను సత్యం, గడ్డం సూరయ్య, గుమ్మడపల్లి లచ్చన్న, విజయకుమార్ పాల్గొన్నారు.

వరంగల్ తూర్పులో రాజకీయ పార్టీల ప్రచారం షురూ..

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు అధికార పార్టీ అభ్యర్థి మినహా మిగతా పార్టీల అభ్యర్థుల ఖరారు పూర్తిస్థాయిలో చేయనప్పటికీ వివిధ రాజకీయ పార్టీలు తమ ఉనికి కోసం ఓటర్లను ఆకర్షించే రీతిలో ప్రచార రథాలతో తమ ప్రచారంను కొనసాగిస్తున్నారు. వీధులలో ప్రచార రథాలు సంచరించరిస్తూ వరంగల్‌తూర్పు నియోజకవర్గంలో ఎన్నికల వేడిని రేకెత్తిస్తున్నాయి. ప్రధానంగా బీ ఆర్‌ఎస్ పార్టీ తో పాటు గా కాంగ్రెస్ బిజెపి తదితర పార్టీలు తమ ప్రచార సాధనలతో పార్టీ పరంగా తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు వివిధ వార్డుల్లో తమదైన శైలిలో ప్రజలను ప్రసన్నం చేసుకునే విధంగా ఇంటింటికి తిరుగుతూ తమ గెలుపు కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అదే విధంగా వివిధ పార్టీలు కూడా అధికార పార్టీకి తామే ప్రత్యర్థులమన్నట్టు గా తమ ప్రచార హోరు ముమ్మరం చేస్తున్నాయి. తూర్పులో ఎటు చూసినా ఎన్నికల హడావుడి మొదలైంది. వివిధ పార్టీల అధినాయకత్వం కూడా కొంతమందిని తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తున్నట్లు సమాచారం వస్తున్న అట్లాంటి అభ్యర్థులు సైతం ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నద్ధులు అవుతుండడం గమనార్హం. ఏమైనాప్పటికీ మిగతా పార్టీల అభ్యర్థుల ఖరారు విషయంలో ఎవరు బరిలో నిలుస్తారో ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. అయినప్పటికీ అన్ని పార్టీలు సైతం తమ ఉనికిని తూర్పులో చాటుకొనుటకు ఎవరికి వారే వ్యూహాలు ప్రతివ్యూహాలు రూపొందిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా వివిధ పార్టీల అధిష్టానం కూడా పై స్థాయి నుండి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తుండడం తూర్పు నియోజకవర్గం అభ్యర్థుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఈ క్రమంలో తూర్పు నియోజకవర్గంలో ఎవరికి వారే తమ పార్టీ గెలుపు దిమాను ఆశిస్తున్నారు.

ఏది ఏమైనప్పటికీ తూర్పు నియోజకవర్గంలో పార్టీల యొక్క ప్రచార హోరు ఓటర్లను ఎంత వరకు ఆకర్షితులను చేస్తుందో మిగతా పార్టీల అభ్యర్థి ఖరారు తర్వాత ఏ మేరకు ప్రచార శైలి ఉంటుందో వేచి చూడాల్సిందే.

కంటికి రెప్పలా కాపాడుకుంటా : ఎర్రబెల్లి

నవతెలంగాణ-పర్వతగిరి



బీఆర్‌ఎస్ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడు కుంటానని రాష్ట్ర పంచాయ తీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం, రాయపర్తి మండలం పానీష్‌తండాకు చెందిన పార్టీ కార్యకర్తలతో మండల కేంద్రంలోని మంత్రినివాసంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సమస్యలను తీర్చే బాధ్యత తనదేనన్నారు. కార్యకర్తల కుటుంబంలో సభ్యుడిగాఅండగాఉంటానని మంత్రి ఎర్రబెల్లిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ

వచ్చే శీతకాల పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ చేస్తున్న మాదిగల విశ్వరూప రథ యాత్రకు జిల్లాలోని అన్ని గ్రామాల నుండి మాదిగలు వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ కోరారు. బుధవారం న్యూ శాయంపేటలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా దినేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం కోసం మంద కృష్ణమాదిగ మాదిగల విశ్వరూప రథయాత్ర చేస్తున్నారని అన్నారు. ఈనెల 23న రథయాత్ర హనుమకొండ జిల్లాలోకి మధ్యాహ్నం ప్రవేశిస్తున్న సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రతీగ్రామం నుండి మాదిగ బిడ్డలు అధికసంఖ్యలో వచ్చి మంద కృష్ణమాదిగకు ఘన స్వాగతం పలికి అనంతరం జరుగు జిల్లా సన్నాహక మహాసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మెస్పి జిల్లా కన్వీనర్ గంగరాపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఇంచార్జి మంద చిన్నరాజుమాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శులు బొడ్డు శాంతి సాగర్‌మాదిగ, ఆంకిల్ల రాజుమాదిగ,రాజరపు భిక్షపతిమాదిగ, చిలువేరు ఆశీర్వాదంమాదిగ, అక్కేనకుంట వెంకటస్వామి మాదిగ , శనిగరపు రవీందర్ మాదిగ, జెర్రీ పోతుల సారంగపాణి మాదిగ ,బొక్క సాంబ రాజు మాదిగ ,జెర్రీ పోతుల సతీష్‌మాదిగ పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణార్థం ఫోటోగ్రఫి, షార్ట్‌ఫిలీం పోటీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతీ, యువకులకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు తెలంగాణ రాష్ట్ర పోలీసుల ఆధ్వర్యంలో ఫోటోగ్రఫి, షార్ట్ ఫిలిమ్ పోటీలు నిర్వహించనున్నట్లు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా పేర్కొన్నారు. పోలీసుల అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21నుండి 31వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసుల విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా వుండే ఈ మధ్యకాలంలో తీసిన 3ఫోటోలు, 3నిమిషాల నిడివి కలిగిన షార్ట్ ఫిలిమ్‌లను రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22లోపు వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్‌డ్రైవ్, 10బి8 సైజ్ ఫోటోలను వరంగల్ పోలీసు కమిషనరేట్ పీఆర్వోకు అందచేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు రోడ్డు ప్రమాదాలు, సైబర్‌నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢ నమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందనకు సంబంధించి ప్రధానాంశాలుగా వుండాలని సూచించారు. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసులు చేసిన సేవలు, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత ఏడాది 2022 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటి వరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిలిమ్‌ను మాత్రమే పంపించాలన్నారు. మరిన్ని వివరాలకు 8712685050 నెంబర్ ద్వారా పీఆర్‌ఓను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీసు అమరవీరు త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతోపాటు ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీసు కమిషనర్ కోరారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-హన్మకొండ

ప్రమాదంలో మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి తోటిఆటో డ్రైవర్లు చేయిచేయి కలిపి తమ వంతు సహాయం చేశారు. కొన్నిరోజుల క్రితం 31వ డివిజన్ న్యూశాయంపేట ప్రాంతానికి చెందిన శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ ఆటో డ్రైవర్ గండ్రతి రాజు మరణించారు. అతని కుటుంబం ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రహించిన తోటి ఆటోకార్మికులు అతని భార్యకు యూనియన్ తరపున రూ.30 వేలు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి, ఉపాధ్యక్షులు బోళ్ల సునీల్, క్యాషియర్ రాసమల్ల సురేష్, ఆవునూరి లక్ష్మణ్, వేల్పుల పున్న చందర్ మరియు ఆటో డైవర్స్ పాల్గొన్నారు.

దుర్గామాత పూజలలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భీమారం సత్య సాయి కాలనీలో దుర్గమాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అటికం రవీందర్, ఎర్రగట్టు గుట్ట చైర్మన్ చింతలలక్ష్మణ్, గజాల గోవర్ధన్, ఉప్పు ప్రభాకర్, సంగాల సరోజన, కాలనీ వాసులు ముద్దసాని వెంకట్ రెడ్డి, చిట్టిమల్ల రాజేంద్ర ప్రసాద్, గైకాడి శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడను.. ప్రేమాభిమానాలకు దాసుడను

- ప్రజా ఆశీర్వాద యాత్రలో చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

దాదాపు 3 దశాబ్దాలుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నానని, వారి సేవకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్న సేవకుడనని, వారి ప్రేమాభిమానాలకు దాసుడని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన 52వ డివిజన్ రాంనగర్ పరిధిలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి తలుపుతడుతూ ప్రతిగడప గడపకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను వివరిస్తూ వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలు, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. వీర తిలకాలు దిద్ది, మంగళ హారతులు, మేళతాళాలతో, డప్పు చప్పులతో పూల వర్షంతో సాదరంగా స్వాగతించారు. వినయన్న వెంటే తామంతా అంటూ భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏండ్లలో అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. అన్ని కులాలకు, మతాలకు సముచిత స్థానమిస్తూ... పండుగలను ఘనంగా నిర్వహించదని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉద్యోగులకు, కార్మికులకు, ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గానికి రూ.5కోట్ల నిధులు ఐదేళ్ల కాలంలో రాకపోయేవని, కానీ నేడు తెలంగాణ పాలనలో నియోజకవర్గంలోని ఒక్కో డివిజన్‌కే 20 నుంచి 30 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామని వివరించారు. స్థానికంగా కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లను నిర్మించడం జరిగిందని, కమ్యూనిటీ హాళ్లను, పార్కులను అభివద్ది చేశామని అన్నారు. కరోనా కాలంలోనూ, వర్షాలు వచ్చినప్పుడు నియోజకవర్గ ప్రజల వెంటే ఉన్నానని అన్నారు.

విద్యుత్ బిల్లుల డిజిటల్ చెల్లింపులపై అవగాహన

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయఆవరణలో బుధవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నెలనెలా విద్యుత్ బిల్లులను డిజిటల్ పేమెంట్‌ల ద్వారా చెల్లింపు పై విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, కరపత్రాలను విద్యుత్ వినియోగదారులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ ఏడి దేవేందర్‌రావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తున్నారని, గూగుల్ పే, ఫోన్ పే ద్వారా ప్రతినెల విద్యుత్ బిల్లులను తమ ఇంటివద్ద నుండే చెల్లించుకోవచ్చని సూచించారు. విద్యుత్ బిల్లులను నగదు రూపంలో చెల్లించడానికి గ్రామపంచాయతీ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదన్నారు. విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ బిల్లులు ఎలా చెల్లించాలో డిజిటల్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణ, లైన్ ఇన్‌స్పెక్టర్ దామోదర్, లైన్‌మెన్ సంతోష్, జేఎల్‌ఎం విష్ణు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కుడ్లే సుధాకర్ రావు సోదరుడు కుడ్లే అంకుస్ రావు మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ యువ నేత, జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతంరెడ్డి సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, ఎంపిటిసి వావిలాల వేణుగోపాల ప్రసాద్, సర్పంచ్ బైరి శ్రీనివాస్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గుర్రం రవీందర్, గ్రామశాఖ అధ్యక్షుడు బూర పైడి, సర్పంచులు శంకర్ రావు, కుమారస్వామి, నాయకులు కిష్టయ్య, రమేష్, శ్రావణ్, లక్ష్మణ్, మహేష్, రాజు, రాజయ్య పాల్గొన్నారు.

కూష్మాండ దుర్గ అలంకరణలో అమ్మవారు

నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందుగల శ్రీ భ్రమరాంబికా అమ్మవారి దేవాలయంలో బుధవారం కూష్మాండదుర్గ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది. నిత్యాహ్నికము శ్రీ సూక్త విధానముచే షోడశోపచార పూజ, లలిత సహస్రనామ పారాయణము, దేవ్యుపనిషత్ పారాయణము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమంలో దేవాలయ ఉపప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ముఖ్య అర్చకులు, పాతర్లపాటి శ్రీనివాస్, అయినవోలు మధుకర్ శర్మ వేద పండితులు గట్టుపురుషోత్తంశర్మ, విక్రాంత్, వినాయక్‌జ్యోషీ , అర్చకులు నందనం మధు,నందనం భాను ప్రసాద్ శర్మ, మడికొండ దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారని ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.

ఎమ్మెల్యే గండ్రను కలిసిన నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే గండ్రను గెలిపించుకుంటామని, కార్యకర్తలందరూ సమిష్టి కృషితో ముందుకు సాగుతామని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు చల్లా శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు మస్కే సుమన్, బొంతల నాగరాజు, జూపాక సందీప్ పాల్గొన్నారు.

దాస్యంకు యూనియన్ల సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నిత్యం ప్రజల్లో ఉండే వాడు, అనునిత్యం కార్మికుల కష్టసుఖాల్లో తోడుండేవాడు దాస్యం వినయ్ భాస్కర్ అని, రానున్న ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కే ఉంటుందని కార్మిక, కర్షక యూనియన్లు ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రకటించి మద్దతు తెలిపారు. హనుమకొండ రాంనగర్‌లోని నిత్య బ్యాంక్వెట్ హాల్‌లో బుధవారం ట్రేడ్ యూనియన్లు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశాయి.

ఈ సందర్భంగా కార్మిక సంఘాలు ఏకగ్రీవంగా రానున్న ఎన్నికల్లో వారి పూర్తి మద్దతు దాస్యం వినయ్ భాస్కర్ కే ఉంటుందని ప్రకటించారు. తీర్మాణాలు చేసి ప్రతులను స్వయంగా వినయ్ భాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ టిఆర్ఎస్ నాయకులు ట్రేడ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మతవిద్వేషాలు రగిలించే బీజేపీ, అవకాశవాద రాజకీయాలకు పాల్పడే బీఆర్ఎస్‌ను జరగబోయే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించడమే సీపీఎం రాజకీయ విధానమని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ రాంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కాజీపేట మండలం శిక్షణ తరగతుల్లో మండల నాయకులు జంపాలరమేష్ అధ్యక్షత వహించగా వర్తమాన రాజకీయాలు సీపీఎం వైఖరి అనే అంశంపై ఎం.చుక్కయ్య మాట్లాడుతూ నవంబర్ చివరిగా జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా, సిపిఎం పార్టీ తన విధానాన్ని ప్రకటించనున్నదని తెలిపారు. 2014 ,2018 జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ రెండుసార్లు అధికారంలోకి వచ్చి ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా మాటలతో కోటలు దాటుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది అన్నారు. దళితులకు మూడెకరాల భూమిని ఇస్తామని దళితుడినే ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీని ఎందుకు నిలబెట్టుకోలేక పోయిందో జవాబు చెప్పాలని ప్రశ్నించారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కీలకమైనటు బిల్లుల అన్నింటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు తెలిపిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,కర్షక, వ్యవసాయ కూలీల ఉపాధి సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించలేకపోయింది అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తూ ఉద్యోగుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని చుక్కయ్య మండిపడ్డారు.

వ్యవసాయరంగంలో, కార్మిక రంగంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓ స్పష్టమైన విధానం లేదని వారు అన్నారు. రాజకీయ విధానంలో అవకాశవాద వైఖరిని కలిగి ఉండడం ఓ ప్రమాదకరమైన సంకేతం అన్నారు. రాజకీయ విధానంలో కూడా బీజేపీ మతవిద్వేషంకు రాజకీయాల పై ఎలాంటి నోరు మెదపకపోవడం, కేంద్రం మెడలు వంచి రాబట్టాల్సినటువంటి వాటాను రాబట్టే విషయంలో ఒక నిఖరమైన పోరాటాన్ని ఈ కాలంలో సాగించలేక పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టులు బిజెపి విధానాలకు వ్యతిరేకంగా విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేటువంటి విధానాలకు వ్యతిరేకంగా బిజెపి కుటిల రాజనీతికి వ్యతిరేకంగా ఆడుగడుగునా పోరాడుతున్నది ఎర్రజెండా లేనని ప్రమాదకరమైనటువంటి మత ఉన్మాద పూరితమైన బీజేపీని, అవకాశవాద వైఖరిని కలిగిన బీఆర్ఎస్‌ను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని వారు తమ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో మండల నాయకులు ఓరుగంటి సాంబయ్య, సంటి రవి ,వాసుకుల మల్లేశం, గడ్డం అశోక్, ఎండి.అలీ, పాతర బోయిన సర్వయ్య, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కళాక్షేత్రంపై కరుణ చూపని మంత్రి కేటీఆర్

- తొమ్మిదేళ్లుగా నత్తనడకన సాగుతున్న నిర్మాణ పనులు



నవతెలంగాణ-హన్మకొండ

ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అనేక కార్యక్రమాలను శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలతో హడావుడి మొదలైంది. తెలంగాణ ఆవిర్భవించిన సంవత్సరమే కాళోజి జయంతి సందర్భంగా హనుమకొండ హయగ్రీవచారి కాంపౌండ్‌లో 2014న స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిది సంవత్సరాల క్రితం ఎంతో ఆర్భాటంగా శంకుస్థాపన చేసి ఏడాది లోపు పనులు పూర్తిచేసి వరంగల్ ప్రజలకు అంకితం ఇస్తానన్న మాటలు నీళ్లమూటలయ్యాయి. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత కొన్ని వేల కోట్ల నిర్మాణ పనులు ప్రగతిభవన్, నూతన సచివాలయం, అంబేద్కర్ విగ్రహం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక భవనాలు శంకుస్థాపనలు చేసే ప్రారంభోత్సవాలు కాగా కేవలం రూ.50కోట్లతో ప్రారంభించిన కాళోజీ కళాక్షేత్రం ఇప్పటికీ పూర్తి కాకపోవడం అటు అధికారులు ఇటు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమే అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇప్పటివరకు ప్రతి సంవత్సరం వస్తున్న కాళోజీ జయంతి సందర్భంగా ప్రారంభోత్సవం చేస్తామని హడావుడి చేసి చివరికి వరంగల్ ప్రజలకు మొండి చేయి చూపెడుతున్నారు. ఇటీవల రెండుసార్లు వచ్చిన కేటీఆర్ మొదట కాలోజీ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 6న ప్రారంభోత్సవం చేస్తామని వారం రోజులుగా హడావుడి చేశారు. పలుసార్లు రాష్ట్రస్థాయి అధికారులతో పాటు జిల్లాలోని మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యంలతో పాటు అనేకమంది రాజకీయ నాయకులు కాలేజీ కళాక్షేత్రం ప్రారంభం జరుగుతుందని హైదరాబాద్ రవీంద్రభారతి తర్వాత మన వరంగల్‌లోనే అందుబాటులోకి వస్తుందని ఊరించి చివరికి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయని ప్రారంభోత్సవాన్ని తిరిగి వాయిదా వేశారు.

కళ తప్పిన కళాక్షేత్రం...

వరంగల్‌లో కాలోజీ కలక్షత్రాన్ని నిర్మిస్తున్నామని 2014లో 4.5 ఎకరాలలో 32 వేల స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో 1100 మంది వీక్షకులు కూర్చునే విధంగా మొదటగా రూ.50 కోట్ల అంచనా తో ప్రారంభించి ప్రస్తుతం రూ.75 కోట్ల అంచనాకు పెంచారు. కాళోజి కళాక్షేత్రం మాత్రం అనుకున్నంత స్థాయిలో పనులులేవు ఇంజనీర్లు కూడా నిర్మాణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పైన పటారం లోనలొటారం అనే చందంగా ఉంది.

దళితబంధు పేరుతో దగా చేసిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌ఖన్నా



నవతెలంగాణ-హన్మకొండ

బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు దళిత బంధు పథకాన్ని టీఆర్ఎస్ బంధుగా మార్చారని ఎమ్మార్పీఎస్ టీఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు రాజేష్‌ఖన్నా విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం అర్హులైన లబ్దిదారులకు అందకుండా బీఆర్ఎస్ నాయకులు వారికి అనుకూలమైన వారికి ఇస్తున్నారన్నారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో మాదిగలకు అన్నిరంగాల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయ డంలో సీఎం కేసీఆర్‌పూర్తిగా విఫలమయ్యారన్నారు. దళితులకు ఇస్తానన్న మూడెకరాల భూమి ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. గృహలక్ష్మిపథకంలో ఇల్లు లేని వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా అధికారపార్టీ నాయకులు వారి అనునయులకే ఇచ్చుకున్నారని ఆరోపించారు. దళితబంధులో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అక్రమా లపై సీఎం కేసీఆర్ విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఎం కేసీఆర్ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిగల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నవంబర్ 5న మాదిగల యుద్ధబేరి బహిరంగ సభలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని దీనికి సామాజిక ఆర్థి క రాజకీయ న్యాయమైన వాటాకోసం పోరాడుదాం రండి అని మాదిగ సమాజాని కి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి రాష్ట్ర నాయకులు బుచ్చు మొగిలి సిలువేరు సుధాకర్ తాళ్లపల్లి విజయకుమార్ జిల్లా అధికార ప్రతిని తాళ్లపల్లి యోగు జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల రాకేష్ జిల్లా ఉపాధ్యక్షులు జన్ను సంజీవ్ పొడిచేటి ప్రతాప్ హనుమకొండ మండల అధ్యక్షులు తీగల సుధాన్ కాజీపేట మండల అధ్యక్షులు కొడవటి తిరుపతి చింతల జయరాజు మండల ఉపాధ్యక్షులు గిన్నారపు అనిల్ కుమార్ సురేందర్ వెంకన్న రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలను బిచ్చగాళ్లను చేసిన రాక్షసుడు సీఎం కేసీఆర్

- బరిగీసి కొట్లాడితే పరకాలలో బీసీలదే గెలుపు
- నియోజకవర్గాన్ని దోచుకున్న దొంగలసింగారం నేత ధర్మారెడ్డి
- ఉద్యమ నేత ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ



నవతెలంగాణ-ఆత్మకూర్

పదవులను, సంక్షేమ పథకాలను అందించకుండా బీసీలను తెలంగాణలో బిచ్చగాళ్లను చేసిన రాక్షసుడు కేసీఆర్ ను పాతాళానికి తొక్కలని తెలంగాణ ఉద్యమకారుడు వెంకటనారాయణ విశ్రాంతి ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ పిలుపుని చ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆత్మకూర్, దామెర మండలాల ఓబిసి ఆత్మీయ సమ్మేళనం గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని ఎస్సీ, ఎస్టీ, ఓబిసి విద్యార్థులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో 0.05 ఉన్న వెలమలు తెలంగాణను దోచుకుంటూ రాజభోగాలు అను భవిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే నిరుపేద దలు చదువుకునే పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ నిరుపేదలకు అందని ద్రాక్షల విద్యను మార్చారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను బంధువులు కుటుంబ సభ్యులు, బినామీల పేర్లపై దోచుకుంటున్నారన్నారు. ఈ కల్వకుంట్ల కుటుంబ పాలన దోపిడిని అంతం చేస్తేనే సంక్షేమ ఫలాలు బలహీన వర్గాలకు అందుతాయన్నారు.

దోచుకున్న దొంగల సింగారం నేత చల్లా

రెండు ఎకరాలు భూమి ఉన్న ఆసామి దొంగల సింగారం నేత చల్లా ధర్మారెడ్డికి ఇన్ని వేల ఎకరాల భూములు, వేల కోట్లు ఎలా వచ్చాయో దమ్ముంటే ప్రజలకు తెలియజేయాలని సవాల్ విసిరారు. బినామీ పేర్లతో కాంట్రాక్టులు తీసుకుని అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ నాసిరకం పనులు చేసి భారీగా బిల్లులు స్వాహా చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అక్రమాలకు సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. పరకాల నియో జకవర్గంలో బీసీలందరూ ఐక్యంగా బరిగీసి కొట్లాడితే బీసీ అభ్యర్థినే ఎమ్మెల్యేగా గెలుస్తాడన్నారు. ప్రతి ఒక్కరూ బీసీల గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.

ఎస్సీ బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన కేసీఆర్

ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు ఎస్సీ బీసీ కార్పొరేషన్లలో పుష్కలమైన నిధులతో పాటు విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీ, కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేవారన్నారని కన్నెబోయిన రాజయ్యయాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాబుయాదవ్, ప్రసాద్, పైడి కళ్యాణ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రమల్లయ్య, ఇర్సడ్ల సదానందం, కక్కెర్ల సాంబయ్య రాష్ట్ర నాయకులు రజక సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ మధు చందర్, విశ్వబ్రాహ్మణ నాయకులు ఎద్దులాపురం శ్రవణ్,గట్టు వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి

- సుబేదారి సీఐ ఎం.ఎ.షుఖర్

నవతెలంగాణ-సుబేదారి

యువత క్రీడల పట్ల స్ఫూర్తిని పెంచుకొని సమాజ అభివద్ధిలో భాగస్వామ్యం కావాలని సుబేదారి సిఐ ఎం.ఎ.షుఖుర్ పిలుపునిచ్చారు. హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో జరుగుతున్న డివైఎఫ్ఐ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జీవితంలో గెలుపు ,ఓటమిలు సహజమని ఓటమితో కంగిపోవద్దని, దాన్ని స్ఫూర్తిగా తీసుకుని అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమించాలని, జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే పట్టుదలతో పనిచేయాలని, క్రీడలు మానసిక శారీరక అభివద్ధికి ఎంతగానో తోడ్పాటు పడతాయని, స్నేహభావాన్ని పెంపొందించడం కోసం క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు.

నేటి సమాజంలో యువత సోషల్ మీడియా పరిమితం కాకుండా, క్రీడలకు ఆడేందుకు ప్రాధాన్యత నివ్వాలని, పట్ల ఉత్సాహాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో యువత క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు.

క్రీడల నిర్వహణ అభినందనీయం

సమాజంలో ఉన్న సమస్యల పట్ల యువత కోసం నిరంతరం పాటు పాడే డివైఎఫ్ఐ యువతలో ఉన్న టాలెంట్‌ను వెలికి తీయడం కోసం క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ఫైన్ విద్యాసంస్థల అధినేత కుమార్ యాదవ్ అన్నారు. క్రీడలు యువతలో ఆసక్తిని పెంపొందిస్తాయని ఉత్సాహాన్ని కలిగిస్తాయని పోటీని ఏర్పాటు చేస్తాయని, క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా కార్యదర్శి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేష్, ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, వంగాల ప్రణయ్, రాచపూడి యువన్, పద్మాకర్, మెట్టు సమ్మన్న, సముద్రాల రాజు, రవితేజ, పద్మాకర్, మామిడిపల్లి గణేష్ చాప్పర్తిసంపత్ కోల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

మాదిగల యుద్ధభేరి కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎమ్మార్పీఎస్ (టీఎస్) ఆధ్వర్యంలో బుధవారం కాశీబుగ్గలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద మాదిగల యుద్ధభేరి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కేదాసి మోహన్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం సీట్ల కేటాయింపు జరగాలన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టే విధంగా బిజెపిపై అన్ని పార్టీలు ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (టీఎస్) వరంగల్ జిల్లా అధ్యక్షుడు నామిండ్ల చిన్నస్వామి నాయకులు వద్దూరి కుమారస్వామి, కేదాసి ప్రేమ్ సాగర్, కొంగర స్వామి, కొమ్ముల యేసేబు, ఆకులపల్లి ఉప్పలయ్య, వేల్పుల దయాకర్, సుధాకర్, రాజు, కుమార్, పథ్వీరాజ్, దిలీప్ పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని న్యూసైన్స్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు జరుపుకోవడం జరిగింది. ఈ సంబురాలలో భాగంగా డిగ్రి పి.జి. విద్యార్థినులు, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ యూనిట్ పాల్గొన్నారు. ఈశాల ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిజి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్.రాజేశం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.కమాలాకర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన రాష్ట్రంలోని స్త్రీలకు ఇదే గొప్ప పండుగ, మనిషికి ప్రకృతికి మధ్య ఉన్న బంధాన్ని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. బతుకమ్మ పండుగను మన కళాశాలలో జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ కె.రవీందర్‌రెడ్డి, ఎ.ప్రవీణ్ కుమార్‌యాదవ్, వైస్ ప్రిన్సిపాల్ వి.మధుకర్యన్, ఎస్ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ బి.రవీందర్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిరకు ఘన స్వాగతం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల క్రాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని కార్యకర్తలను ఉద్దేశించి సింగపురం ఇందిర మాట్లాడుతూ అవకాశం కల్పించిన ఏఐసిసి నాయకులకు టిపిసిసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనను ఎంతగానో ఆదరించే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ముఖ్య నాయకులు ఘనస్వాగతం పలికిన ందుగాను వారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, జిల్లా నాయకులు మల్లారెడ్డి, బాబు, దీలిప్ రెడ్డి, అనిల్, నీలం మోహన్, భిక్షపతి, విజయమనోహర్, , అంజనేయులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడియం గెలుపుకు కృషి చేయాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కడియం గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెళ్ళి క్రిష్ణారెడ్డి అన్నారు. చిల్పూర్ మండలంలో శ్రీపతి పల్లి, లింగంపల్లి తో పాటుగా పలు గ్రామాల్లో క్లస్టర్ ఇంచార్జీల ఆధ్వర్యంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కలిసి పని చేయాలన్నారు. కేసీఆర్ ప్రజామేలుకై మేనిఫెస్టో, కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉడుత వెంకటనారాయణ, క్లస్టర్ ఇంచార్జీ సర్పంచ్ కొంగరి రవి, కొయ్యడ రామదాసు, గొంగిడి క్రిష్ణమూర్తి, రంగు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రచ్చ రవి, పల్లపు ఐలయ్య వెంకట్రాజం, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల కోసం ఒక సైనికుడిలా పని చేస్తా: పల్లా

నవతెలంగాణ-తరిగొప్పుల

జనగామ నియోజకవర్గ ప్రజల కోసం ఒక సైనికుడిలా పనిచేసి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని బొంత గట్టు నాగారం, బోత్తలపర్రే, జాలు బాయ్ తండా, మాన్సింగ్ తండా, వాచ్య తండా, కొత్త తండా, బోజ్యా తండ, అంకుశాపూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు.. తెలంగాణ రాష్ట్రం గ్రామ స్వరాజ్యం దిశగా దూసుకు పోతుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తామన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు , 24 గంటలు ఉచిత విద్యుత్, మంచినీటి సరఫరా, సాగనీరు లాంటి దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీని మళ్లీ గెలిపించుకోవడం వల్ల



రైతుబంధు ఎకరానికి 16000, సౌభాగ్య లక్ష్మీ ద్వారా పేద మహిళలకు నెలకు 3000, జర్నలిస్టులకు వైద్య భీమా, వంట గ్యాస్ సిలిండర్ 400, తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి కేసీఆర్ బీమా కింద ఐదు లక్షలు, ఆసరా పెన్షన్లు 5016 , అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత లాంటి పథకాలను అమలు చేస్తామన్నారు. తనని ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తే మూడు నెలల్లో మేనిఫెస్టోలో ఉన్న పథకాలన్నింటినీ నియోజకవర్గంలో ఉన్న ప్రతి కుటుంబానికి అందేలా కషి చేస్తానన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకే వేసి ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను, మొదటిసారి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, జడ్పీటీసి ముద్దసాని పద్మజా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు మధుసూదన్ రెడ్డి,జూమ్ లాల్ నాయక్, సర్పంచ్ లు బాలమణి రాజయ్య, ప్రభుదాస్, వీరేందర్, బుచ్చిరాజ్ యాదవ్, బారాస నాయకులు జొన్న గొని, సుదర్శన్ గౌడ్, అర్జుల సంపత్ రెడ్డి, తాళ్ల పెల్లి పోచయ్య, రాజారాం, ఖాతా విజయ్,సుదీర్,రామరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కమ్మగాని సోమయ్య మరణం వామపక్ష రాజకీయాలకు తీరని లోటు

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

కామ్రేడ్ కమ్మగాని గుణ.సోమయ్య మరణం వామపక్ష రాజకీయాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో కామ్రేడ్ సోమయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షత వహించగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ సోమయ్య పాలకుర్తి టౌన్ లో సీపీఎం బలోపేతం కోసం కృషిచేసి సీపీఎం సర్పంచ్ గా గెలవడం కోసం తన శాయశక్తుల కృషి చేశారన్నారు. నేటి తరం యువతీ యువకులు ప్రజలు కార్మికులు రైతులు సోమయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రాబోయే ఎన్నికల్లో ఓడించిదేశాన్ని కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమసత్యం, సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, బెల్లి సంపత్, తెలంగాణ కలిగిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, సీపీఎం నాయకులు గట్ల మల్లారెడ్డి, తెలంగాణ కల్లుగిత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కమ్మగాని నాగన్న, తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదినూరి మదర్, వారి కుటుంబ సభ్యులు కమ్మగాని వెంకన్న, కమ్మగాని మహేందర్, పులి ఎలేంద్ర యాదగిరి, చాట్ల శ్యామల, కమ్మగాని కొండమ్మ, సిపిఎం నాయకులు నక్క రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు విగ్నేష్,జ్యోతి కొమురయ్య, మర్రిపోడు సోమయ్య, బి కుమార్, ఒగ్గుల కొమురయ్య, రమ్య, మను,నరేష్, సోను తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభల కరపత్రం జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల పెద్ద మైసయ్య అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు మంగళంపల్లి జనార్ధన్ బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ దేశంలో అతి పెద్ద రంగం వ్యవసాయ కార్మిక సంఘం డీఎంకేయూ జాతీయ మహాసభలు బీహార్ రాజధాని పాట్నాలో నవంబర్ 2వ తేదీ నుండి 5 తేదీ వరకు జరిగే మహాసభలకు మొదటి రోజు రెండు లక్షల మంది వ్యవసాయం పై ఆధారపడిన కార్మికులను తరలించడానికి సన్నహాలు జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం నుండి పదివేల మంది వ్యవసాయ, ఉపాధి హామీ కార్మికుల ను కూడా సమీకరిస్తున్నామని అందుకు మీ సహాయ సహకారాలు అందించి ఈ మహాసభలను జయప్రదం చేయగలరాని కోరారు. ఈజాతీయ మహాసభలలో వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారం కోసం చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి వ్యవసాయ పరిశోధనా మండలి సూచనలు, సలహాలు అభిప్రాయాలు తీసుకొని ప్రభుత్వాల దృష్టి కి తీసుకెళ్తామని ఈ మహాసభల నిర్వహణ కోసం వ్యవసాయ కార్మిక సంఘం కు మీఅమూల్యమైన సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో మండల నాయకులు పెరబోయిన వీరాస్వామి గుర్రం రాములు చిటురు రవి దీకొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకతిని అరాధించే పండుగే బతుకమ్మ

నవతెలంగాణ-జనగామ



ప్రకతిని ఆరాధించే పండుగ అని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ, జనగామ నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాశాల బతుకమ్మ సంబరాలలో జనగాం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బైరి శ్రీనివాస్ పాల్గొని విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రకతిని ఆరాధించే పండుగే బతుకమ్మ పండుగ అని, ప్రపంచములో ఎక్కడ లేని పూల పండుగ సంప్రదాయం మన తెలంగాణాలో ఉండడం ఈ బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని చెప్పారు.తెలంగాణా సంస్కృతి సంప్రదాయాలను నేటి విద్యార్థులకు తెలిపి భావి భారత పౌరులను తీర్చి దిద్దే బాధ్యత అధ్యాపకులపైన ఉందని బైరి శ్రీనివాస్ అన్నారు. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోనే పండుగే బతుకమ్మ అని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వేముల శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, మహిళా అధ్యాపకులు శతి నందిని పటేల్, వరుధిని, రజిత, ప్రియదర్శిని, రేఖ, సబిహా బేగం, ఇశ్రాత్ భాను మరియు విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని బలిమిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.మంత్రి ఎర్రబెల్లిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం నుండి అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆం.ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మేడారపు సుధాకర్ బుధవారం



కార్యకర్తలను కోరారు.బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు: కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్ పూర్

తెలంగాణ స్వరాష్ట్ర సాధనకై ప్రజలు ఏవిధంగానైతే తెగించారో జరగబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు, ప్రజలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే టిక్కెట్టు అభ్యర్థిత్వం ఖరారు అనంతరం బుధవారం మొదటిసారిగా నియోజక వర్గానికి వచ్చిన సందర్భంగా ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో హామీల అమలు, వైఎస్సార్ హయాంలో విద్యార్థుల భవిష్యత్తుకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ తక్షణమే ప్రకటించి, 2నెలల్లోనే పార్టీలకతీతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో నాయకులు పార్టీ కండువా కప్పుకున్న వాళ్ళకే రాష్ట్రమంతటా ప్రభుత్వ పథకాలు అమలు చేశారని, కాంగ్రెస్ పార్టీలో ఎదిగి పార్టీకి మోసం చేసి అధికార బీఆర్ఎస్ లో చేరి బరితెగించి మాట్లాడుతున్నారని దానం నాగేందర్ ఉద్దేశించి అన్నారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి జాడేలేదని అన్నారు. సారా బిజినెస్ చేసి జైలు దాక వెళ్లొచ్చిన కవిత మహిళల కోసం మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రాన్ని వేలకోట్ల అప్పుల్లో ముంచి, వెయ్యి కోట్ల ఎకరాల జాగాలు సంపాదించుకున్నారని సర్వేలో తేలిందన్నారు. దళిత బంధు రూ.10లక్షలు ఇవ్వమని ప్రజలు అడగలేదని, తమ పిల్లలకు ఉద్యోగాలు కావాలని అడిగితే, లేనిపోని ఆశలు చూపి మోసం చేస్తూ, దళిత బంధు కూడా ఊరికొక్కరికిచ్చి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కాపీ కొట్టి, పదో ఇరవయ్యో పెంచి, మరోసారి ప్రజల్ని మోసం చేయ చూస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ మాటలు నమ్మే పరిస్థితిలో ఎవ్వరూ లేరని, ప్రజలెంతో నష్టపోయారని, గ్రూప్ 1, 2, 4 ఇతర విభాగాల్లో పరీక్ష రాసిన విద్యార్థిని ప్రవలిక ఆత్మహత్యపై, కేటీఆర్ మాట్లాడటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం కూడా విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి, చివరికి పరీక్ష పత్రాలు అమ్ముకుని పాలన సాగిస్తున్నారని, మాఫియా దందాలతో మరోమారు ప్రజల్ని మభ్యపెస్తున్నరని అన్నారు. ఓడిపోతే ఎమ్మెల్సీగా కొనసాగుదామని చూస్తున్న కడియం దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి పోటీ చేయాలని సవాల్ విసిరారు. విద్యాశాఖ మంత్రిగా నియోజక వర్గంలో డిగ్రీ కళాశాల తేలేని దుస్థితి కడియందని, 30 ఏళ్ల తర్వాత మరలా నియోజకవర్గానికి సేవ చేస్తానని రావడం సిగ్గుచేటన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ పై కవిత మాట్లాడితే బీఆర్ఎస్ 119 లో కేవలం ఏడు సీట్లు మహిళలకిస్తే, కాంగ్రెస్ పార్టీ 56 సీట్లలో 6గురి మహిళలకు సీట్లు ప్రకటించిందని, మహిళల పక్షపాతిగా కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం పెరిగిపోతోందని, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. టిక్కెట్ల ప్రకటనతో బీఆర్ఎస్ పార్టీ మూడు ముక్కలైతే, ముక్కలుగా ఉన్న కాంగ్రెస్ మాత్రం ఒక్కటిగా అయిందన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు ఒక్కటిగా ఉంటూ తనకు చేయూతనిస్తున్నారని, కాంగ్రెసు ను నియోజక వర్గంలో నిలపడమే ఎజెండాయై, గెలిపిస్తే, ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ నియోజక వర్గ అభివద్ధే లక్ష్యంగా పని చేస్తానని భరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్ రెడ్డి, లింగాజీ, సుభాష్ రెడ్డి, ఎంపిపి ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్, బ్లాక్ అధ్యక్షులు, మంచాల ఎల్లయ్య, గాదె రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి, భిక్షపతి, వెంకటయ్య, మండల నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం: నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి

- కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-పాలకుర్తి

నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, డిసెంబర్ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గూడూరు, ఈరెవెన్ను గ్రామాల్లో చేపట్టిన ఇంటింటికి ఆరు గ్యారెంటీలు కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సుమారు 100 మంది ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం గ్రామాల్లో గల దుర్గామాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణను కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని తెలిపారు. నీళ్ల నిధులు నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి అన్ని ఉద్యోగాలు దత్యాయని విమర్శించారు. అభివద్ధి ముసుగులో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లనే టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోగా కాపీ కొట్టిందని



అన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగళరావు, నిరంజన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, ,గ్రామ శాఖ అధ్యక్షులు సోమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమన్న, దేవేందర్, మహేందర్, వెంకన్న, ఆదినారాయణ సింగిరెడ్డి సత్తిరెడ్డి ,మాజీ సర్పంచ్ బుచ్చమ్మ సత్తి రెడ్డి , అశోక్,రవి, మాహేందర్, రమేశ్, రాము, సురేశ్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో ఎన్నికలు నిర్వహించాలి: ఎన్నికల అధికారి కలెక్టర్

నవతెలంగాణ-పాలకుర్తి

సమన్వయంతో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని, పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటైర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, లలో తీసుకోవలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు మాస్టర్ ట్రేడర్ను సిద్ధంగా ఉంచాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు,ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు,అనంతరం పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు,నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పన ర్యాంపులు త్రాగు నీరు, టాయిలెట్, విద్యుత్, తదితర సౌకర్యాలు అన్నిటిని తనిఖీ చేయాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ ,పాలకుర్తి తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం ,ఎలక్షన్ డిటి రామారావు, ఆర్ఐలు రాకేష్, శరత్చంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి అయిలయ్యను కలిసిన కురుమ సంఘ నాయకులు



నవతెలంగాణ-లింగాలగణపురం

కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యను లింగాల గణపురం మండలం కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడు బర్ల కుమార్, లింగాల గణపురం ఎంపీటీసీ భిక్షపతి గవ్వల మల్లేశం, చౌదర్‌పల్లి శేఖర్, విజయ్ కర్రే కృష్ణ వీరయ్య వెంకటేష్, శ్రీనివాస్. ఉపేందర్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కష్టపడుతున్న జంగాకు టికెట్ ఇవ్వాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జనగామ జిల్లా, తమ నియోజక వర్గంతో పాటుగా, వర్ధన్న పేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అహర్నిశలు పని చేస్తున్న మాజీ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టికెట్ ఇచ్చినట్లయితే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని రఘునాథ పల్లి ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. నియోజక వర్గ కేంద్రంలో బుధవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 7 మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడ్డ వారికి అవకాశం ఇస్తామని అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డికి టిక్కెట్ రావడంలేదని సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. పార్టీలో చేరిన నాటి నుంచి ఎందరో అనేక ఇబ్బందులకు గురి చేసిన , అక్రమ కేసులు బనాయించిన పార్టీ ఉన్నతే లక్ష్యంగా పనిచేసిన నిజాయితీ గల నాయకులు జంగా రాఘవ రెడ్డి అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ జంగాకు టిక్కెట్టు ఇవ్వకపోతే ఎలాంటి నిర్ణయానికైనా వెనుకాడబోమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మేరీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, గాదె రమేష్, అన్నెబోయిన భిక్షపతి, శ్రీరాములు, మండల అధ్యక్షులు కోళ్ల రవి, సురేష్, ప్రసాద్, సపంత్, సద్దాం హుస్సేన్, శివుడు, మ్యాకల మల్లేశం, బాబు, లావణ్య, తదితరులు పాల్గొన్నారు

చేర్యాల రెవెన్యూ డివిజన్ చేస్తామనడం ఓట్ల కోసం కాదా ప్రజలు గమనించాలి: కొమ్మూరి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో బుధవారం లిమ్రా గార్డెన్స్ లో బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని హాజరై మాట్లాడారు. నాయకుల మొఖం చూసి ఓట్లు పడవని ఎర్రబెల్లి ఓటమిని అంగీకరించారని,2 సార్లు ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా జనగామ నిరుద్యోగులకు ఎం చేసాడో చెప్పాలన్నారు.2014,2018 ఎన్నికల్లో కేసీఆర్ జనగామకు ఇచ్చిన హామీల్లో జనగామ నుండి హైదరాబాద్ వరకు ఇండస్ట్రియల్ కారిడార్,నర్సింగ్ కళాశాల, లెదర్ పార్కు, ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్, రంగప్ప చెరువు పర్యాటక కేంద్రం, చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, పల్లా ప్రజల సేవకు రాలేదన్నారు. నా లక్ష్యం ప్రజాసేవ మాత్రమే అని, జనగామ నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో జ్వరం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రమల సుధాకర్, వేమన సత్యనారాయణ రెడ్డి. జడ్పిటిసి కొండల్ రెడ్డి,పడమటి కేశవాపూర్ సర్పంచ్ గిద్దల రమేష్ , కంచ రాముల, నిడిగొండ శ్రీనివాస్, వంచ వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీటీసీ బాలకిషన్ గౌడ్, ఎల్లయ్య , ఎంపీటీసీ ఎండి మసుద్, వార్డ్ మెంబర్ పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, లింగంపల్లి ఆనందం,కట్కూరి బాలయ్య,హరిబాబు మాజీ సర్పంచ్, నరసింహులు మాజీ సర్పంచ్. మల్లారెడ్డి మాజీ సర్పంచ్. జంగిటి విద్యానాథ్. ఆరగొండ పరుశురాములు ఎక్స్ ఎంపీపీ, నాగిరెడ్డిపల్లి శ్రీనివాసు రాములు, జ్యోతి భాస్కర్ ఎల్లారెడ్డి, సురేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి. మదన్ శివరాం. సద్ది నర్సిరెడ్డి, జంగటి స్వామి, గాలి కృష్ణ, తిరుపతి రెడ్డి, బుచ్చిరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజు, కొయ్యడ శ్రీనివాస్. గని గౌడ్. శ్యాంసుందర్ రెడ్డి, నర్మెటా ఆంజనేయులు, చంద్రమౌళి,ఎండి గౌస్, దిడిగ రమేష్. బుచ్చిరాజు, అవధూత శ్రీను, వెంకటేశు సిద్దులు, కొండ సిద్దయ్య, జంపయ్య. అబ్బ సాయిలు, మోహన్ రెడ్డి, వేణు వందన, వెంకట్ రెడ్డి, పెద్దటి యాదగిరి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, బి రాజయ్య, మల్లారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అమత రెడ్డి, ఐలయ్య, ఎండి.కాజా తదితరులు పాల్గొన్నారు.


ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



కరెంటు బిల్లులను ఆన్‌లైన్‌లో చెల్లించాలని సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఏఈ రాజ్‌కుమార్‌లు అన్నారు. బుధ వారం మండల కేంద్రంలో ఆయన వినియోగదారుల సమక్షంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా చెల్లించే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు తమ బిల్లులను ఆన్‌లైన్ ద్వారా చెల్లించి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో వినియోగదారులు శివ పాల్గొన్నారు.

కొడకండ్ల:



ఘణపూర్ డివిజన్ పరిధిలో గల కొడకండ్ల సెక్షన్ పరిధిలోని బుధవారం అధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది ఉద్యోగులు విద్యుత్ వినియోగ దారులకు ఆన్‌లైన్ వెబ్ సైట్, మొబైల్ యాప్ ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే సులభమైన, సమయాన్ని ఆదా చేసుకొనే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా ఏఈ టి.రాములు సారథ్యంలో వివిధ గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది ప్రత్యేక అధికారులు కలిసి విద్యుత్ వినియోగ దారులకు ఆన్‌లైన్‌లో వెబ్ సైట్. మొబైల్ యాప్ ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో సబ్ ఇంజనీర్, రాకేష్, లైన్‌మైన్‌లు సోమనాదం , రాజలింగం, రంజిత్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

మరొక్కసారి గెలిపించండి: ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ



డోర్నకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ అందరి ఆశీర్వాదంతో నన్ను మరోసారి గెలిపించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ నాయకులు, కార్యకర్తలను కోరారు. బి-ఫామ్ అందుకున్న సందర్భంగా బుధవారం ఆయన స్వగహంలో ఎంపీపీ అరుణ రాంబాబు ఆధ్వర్యంలో పలువురు ఎంపిటిసిలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈసందర్భంగా సత్కారం చేశారు.అనంతరం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉన్నానని, వారికోసం నేను తండాలోనే ఉంటూసేవ చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, గూగులోత్ రమేష్‌నాయక్ , భూక్య జ్యోతి రామ్మూర్తి, జిక్కి నారాయణ, కొమ్ము నరేష్, పులూసు రంజిత చిరంజీవి, సిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై కాంగ్రెస్ మాట్లాడడం హాస్యాస్పదం

నవతెలంగాణ-పెద్దవంగర



అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. చిట్యాల గ్రామానికి చెందిన కొయ్యెడి రామ చంద్రు కాంగ్రెస్ పార్టీలో చేరగా, తిరిగి బుధవారం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు గ్రామంలో అభివృద్ధి పనులు జరగలేదని మాట్లాడడం సిగ్గు చేటన్నారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి పథకాలు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పరమేష్, మాజీ వార్డు సభ్యులు కొయ్యేడి యాకయ్య, రాపోలు సుదర్శన్, ఆవుల సోమన్న, బీసీ సెల్ నాయకుడు కోతి రాజు, చిప్పల స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో పల్లెలు అభివృద్ధి: ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-ఇనుగుర్తి

తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో పల్లెలు అభివృద్ధి సాధించి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గత 10ఏళ్లలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి, ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేసిందన్నారు, ఇనుగుర్తి మండల కేంద్రాన్ని కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఇనుగుర్తిని అగ్రగామిగా నిలుపుతామన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి సీఎం కేసీఆర్ గారి కృషి అలాగే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారి పట్టుదలతో సాధించామన్నారు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేసముద్రం పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న గౌడ్, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గుగులోతు రవి నాయక్, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, మాలోత్ మంజుల మంగ్యా నాయక్, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, అయ్యగారి పల్లి సర్పంచ్ మామిడి శోభన్, చిన్నతండ సర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్ర నాయక్, వీరారెడ్డిపల్లి సర్పంచ్ రాము నాయక్, మీట్యా తండా సర్పంచ్ రవి నాయక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ దార్ల భాస్కర్, అయ్యగారి పెల్లి టిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి ,వార్డు సభ్యులు మల్లెపాక రమేష్, గాడుదుల సరిత రాజన్న, బోళ్ల కొమురయ్య, ముఖ్య నాయకుడు మాజీ గ్రామపటి అధ్యక్షులు సట్ల బిక్షం, నవనందుల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ , పప్పుల వెంకన్న (టీచర్),పెండ్లి మహేందర్ , గడ్డం శ్రీకాంత్, ఎలమాద్రి ప్రభాకర్, బుర రజినీకాంత్, పసునూరి శ్రీకాంత్ ,బూర రాజేష్, గోపందాస్ కష్ణ, కురెల్లి నాగరాజు, గుండ్రపల్లి పవన్ గ్రామ ప్రజలు అనుబంధ సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నారు.





- సంక్షేమ పథకాలే మరోసారి అధికారంలోకి తీసుకు వస్తాయి
- బూతు స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం కేంద్రంలో హరిహర గార్డెన్స్ లో బుధవారం మండల బూత్ స్థాయి కమిటీ సభ్యులతో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సమావేశం నర్విహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్ర దిశ వైపు రైతు రాజులు చేయడమే కేసీఆర్ లక్ష్యం అని అన్నారు కాంగ్రెస్ మీరు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఎన్ని పథకాలు అమలు చేస్తున్నారని ఓటు అడగడానికి వస్తున్నారని ఎద్దేవో చేశారు ఓటు అడిగి ఆకు తెలంగాణలో ఉంది అంటే అది ఒక టిఆర్ఎస్కే ఉంది అని ఆయన అన్నారు గిరిజనులకు ఆరు శాతం నుండి 10% రిజర్వేషన్ పెంచాల్సింది కేంద్ర ప్రభుత్వంది . ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పెంచని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ముందుకు వచ్చి 10% రిజర్వేషన్ పెంచడం జరిగింది .అంతేకాకుండా పోడు భూములకు పట్టాలు , తండాలు ,గూడాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. ప్రతి తండాకు బీటీ రోడ్డు వేసిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కింది. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని కార్యకర్తల కోసం 40 సంవత్సరాలు పరిపాలించి ఏం చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు .కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చే అభ్యర్థులు ఎంత మంది వచ్చినా స్వాగతిస్తామని ఆయన తెలిపారు .అంతేకాకుండా 35 రోజులు బూత్ కమిటీ సభ్యులు నిర్విరామంగా పనిచేసే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గెలిపిస్తారని మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ని చేస్తారని అన్నారు. అంతేకాకుండా కేసముద్రం మండలంలో ఉన్నటువంటి ప్రతి కార్యకర్త కోసం నేను పాలేరుగా పని చేస్తానని ఆయన అన్నారు. అంతేకాకుండా కార్యకర్తలే నా బలగం 24 గంటలు నియోజకవర్గంలో ఉండి 365 రోజులు కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకున్నానని ఎలాంటి ఆపద వచ్చినా నేను ముందుండి మీకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు . నేను కొన్ని సమయాలలో పొరపాటున ఏకార్యకర్తనైనా దూషించినట్లయితే ఈసందర్భంగా నన్ను క్షమించమని కోరారు. ఈసమయంలో కార్యకర్తలే నాకు బంధువులు బలగం అని కొనియాడారు అందరినీ కలుపుకొని పోయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గెలుపుకు కషి చేయాలని యుద్ధం కు పోయేముందు భయపడకుండా వెళ్ళినప్పుడే యుద్ధంలో చచ్చిపోకుండా మిగిలిపోతాం పార్టీ బాగుంటే మన కార్యకర్తలందరిని ఆదుకుంటామని తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి జేఎన్టీయూ ఇంజనీరింగ్ గురుకుల కాలేజ్ ,మెడికల్ కాలేజ్ ,కేంద్రీయ విద్యాలయం ,కలెక్టర్ కార్యాలయం, జిల్లాను సాధించుకున్న ఘనత మహబూబాబాద్ కార్యకర్తలదనని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపిపి వొలం చంద్రమోహన్ ,జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ , ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి ,మండల అధ్యక్షులు ఎండి నజీర్ అహ్మద్ ,కముటాం శ్రీను, రావుల రవిచందర్ రెడ్డి, సత్యనారాయణ రావు, నవీన్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరు మృతి

- మరొకరికి గాయాలు

నవతెలంగాణ-మరిపెడ



ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ళఊకల్ ప్రధాన రహదారిలో పాంబండతండా సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం తాళ్ళఊకల్ గ్రామానికి చెందిన ఆకుల శ్రీను (45) తన ద్విచక్రవాహనంపై మరిపెడ మండల కేంద్రానికి వెళ్లి కిరాణ సరుకులతో తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈక్రమంలో పాంబండతండాకు చెందిన గుగులోతు దాసు అనే వ్యక్తి ఓ పని నిమిత్తం తన ద్విచక్రవాహనంపై మరిపెడ మండల కేంద్రానికి వెళుతున్నాడు. ఈనేపథ్యంలో తాళ్ళఊకల్ ప్రధాన రహదారిలోని పాంబండతండ సమీపంలోని మూల మలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు బలంగా ఢీ కొన్నాయి. ఈసంఘనలలో ఆకుల శ్రీను అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి దాసుకు తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన శ్రీనుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దసరా పండగ ముందు శ్రీను మృతి చెందడంతో గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా ఈఘటనపై స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

బొత్తల తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో బొత్తల తండాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం, గుడుంబా స్థావరాలపై దాడి చేశారు. ఇండ్లలో చొరబడి కాపు కాస్తున్న గుడంబ స్తావరాలపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేసి దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 2600 లీటర్ల బెల్లం పానకం ను ధ్వంసం చేశారు, 30 లీటర్ల సారాయి సీజ్ , 20 కేజీల పట్టిక ను స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఎస్సై దూలం పవన్ కుమార్ మాట్లాడుతూ నిషేధిత బెల్లంతో సారాయి కాయటం అమ్మటం చట్ట వ్యతిరేకచర్యన్నారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని తండావాసులకు ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం రంగాపురం గ్రామంలో పలు గుడుంబా స్థావరాలపై బుధవారం కేసముద్రం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 400 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశారు. 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఒక మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కోగిల తిరుపతి తెలిపారు. కల్వల గ్రామంలో బెల్ట్ షాపుపై దాడులు నిర్వహించి రూ.పదివేల విలువైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ఒక మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా మద్యం రవాణా, విక్రయాలు నాటు సారా తయారీ విక్రయాలు నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం మానుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి గ్రామ అభివృద్ధి పై చేస్తున్న అసత్య ప్రచారం మానుకోవాలిలని బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డెబోయిన గంగాధర్ యాదవ్, మండల సీనియర్ నాయకులు పసులేటి వెంకట్రామయ్యలు అన్నారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామంలో జరిగిన కాంగ్రెస్ సంకల్ప యాత్రలో నిరంజన్ రెడ్డి అవాస్తవాలు మాట్లాడారని చెప్పారు. ఆయన గ్రామ ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎన్నికల అప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారా అని ప్రశ్నించారు. ఎస్సీల కోసం ఏం చేశావని నిలదీశారు. భూములు అమ్ముకొని గ్రామాన్ని అభివృద్ధి చేశానని చెప్పడం సరికాదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సమ్మయ్య గౌడ్, రాంమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎర్రబెల్లి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె యాకన్న అన్నారు బుధవా జిల్లా పార్టీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి పరచందర్ రెడ్డి మాట్లాడుతూ ఎర్రబెల్లి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం సంతోషంగా ఉందని అన్నారు గ్రామంలో అందరు కలిసికట్టుగా ఉండాలని పార్టీ అభివద్ధి కషి చేయాలని అన్నారు రాబోయే రోజుల్లో మహబూబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా కార్యకర్తల సైనికుల చేయాలని పిలుపునిచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పొనుగోటి కిషన్ రావు ఉపాధ్యక్షులు శీలం మధు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కర్ర వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి జిలకర కరుణాకర్ సహాయ కార్యదర్శి వేర్పుల వీరస్వామి కోశాధికారి శ్రీరాముల ముత్తయ్య ప్రచార కార్యదర్శి గొల్లపల్లి శేషగిరి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నున్న నారాయణ స్ఫూర్తితో ఉద్యమించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



తాడిత పీడిత ప్రజల పక్షాన జీవితాంతం పోరాడిన నున్న నారాయణ స్ఫూర్తితో ఉద్యమించాలని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ నక్క సైదులు కళాకారులకు పిలుపునిచ్చారు బుధవారం ప్రజానాట్యమండలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెరుమాళ్ల జగన్నాధం భవనంలో నున్నా నారాయణ 7వ వర్ధంతి నిర్వహించిన వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సైదులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు నారాయణ తన జీవితాంతం పేదల అభ్యున్నతికి కషిచేసిన మహనుభావుడు పేదల కష్టాలను పంచుకుంటూ వారి హక్కుల సాధనకోసం పనిచేశారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావెతిరేక విధానాలపై సమరశిలా పోరాటాలు చేసిన చెరిత్ర వారిది. పేదలకు కుడు గూడు కావాలని.కూలి,భూ పోరాటాలు చీసి జైలుజీవితం గడిపారు. ఈ ప్రాంత రైటంగానికి తాగు, సాగు, నీరు కావాలని వెన్నవరం కాలువ సాధనలో రైతుల పక్షాన ముందుండి పోరాడాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు నూనె శ్రీనివాస్ సర్పంచ్ లక్ష్మి వెంకట్ రెడ్డి పర్వీంబను మచ్చ వెంకన్న అచ్చ నగేష్ ఎల్లమ్మ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షునిగా ఎండీ.రహీం నియామకం

నవతెలంగాణ -ఇనుగుర్తి



రాష్ట్రంలోని అన్ని మతాల అభివృద్ధి తమ ప్రభుత్వ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన శంకర్ నాయక్ మండల కేంద్రానికి చెందిన ఎండి.రహీంను ఇనుగుర్తి మండల మైనార్టీ సెల్ అధ్యక్షునిగా నియామక పత్రం అందజేశారు. అనంతరం రహీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, గ్రామప్రజలు కలగా చూసిన ఇనుగుర్తి మండలాన్ని మండల కేంద్రంగా నెరవేర్చిన ప్రదాత శంకరన్న అని ప్రజల ఆరాధన పొందిన నాయకుడికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఇనుగుర్తి గ్రామంలో మునుపెన్నడు లేని విధంగా అధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.ఈకార్యక్రమంలో కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ ధీకొండ వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, గ్రామపార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య , ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, ఉప సర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్, ఇనుగుర్తి ఉమ్మడి గ్రామల సర్పంచ్‌లు సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సహకారంతోనే సొసైటీ అభివృద్ధి

నవతెలంగాణ-దంతాలపల్లి



సహకార సంఘాలు సహకారంతో బలోపేతం అవుతాయని అందుకే వారి శ్రేయస్సు కోసమే పాటుపడుతున్నామని ఉమ్మడి నరసింహుల పేట రైతు సహకార సంఘం చైర్మన్ రాము గౌడ్ అన్నారు. బుధవారం నవ తెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతి వడ్ల కొనుగోలు సీజన్‌లో రైతులకు సమాయానికి కాంటాలు కాక అనేక ఇబ్బందులు పడుతున్నారని కాంటాలు ఆలస్యం అవుతున్నాయని రైతులు సొసైటీ దృష్టికి తీసుకురావడంతో సొసైటీ ద్వారా అధనంగా గ్రామాలలో కొన్ని సెంటర్లను ఏర్పాటు చేసి ఇబ్బందులను తొలగిస్తున్నట్లు చెప్పారు. పీఎసీఎస్, మహిళా సంఘాల ద్వారా ఎవరి ద్వారా కొనుగోలు చేసిన మండల రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చూస్తున్నామని తెలిపారు. ప్రతి సీజన్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా పాలకవర్గం అన్ని విధాల సహకారాలు అందిస్తున్నామన్నారు. ఏమైనా అక్కడక్కడ ఇబ్బందులు తలెత్తితే డోర్నకల్ ఏకవర్గ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ సహకారంతో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు

శ్రీ వేట వేంకటేశ్వర స్వామి ఆలయ హుండి లెక్కింపు

నవతెలంగాణ-గార్ల



మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వేద వేంకటేశ్వర స్వామి ఆలయంలో హుండి లెక్కింపు ఆదాయం లెక్కింపు చేపట్టినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి నందనం కవితా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులు, సిబ్బంది సమక్షంలో చేపట్టిన హుండి లెక్కింపు లో 1,74,598 రూపాయల ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఈ నెల 27వ తేదీ నుండి జరగనున్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రజలు, భక్తులు సహకరించాలని కోరారు. ఈ లెక్కింపు కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్,వైస్ చైర్మన్ బూడిద రాణీ, హుండి లెక్కింపు పర్యవేక్షణ అధికారి బిక్షమాచారి,కమిటీ సభ్యులు, ఆచార్యులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యా , వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వని బీఆర్ఎస్ కాంగ్రెస్

నవతెలంగాణ-నరసింహులపేట



తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు మ్యానిఫెస్టోలు విడుదల చేశాయి అయితే ఇరువురి పార్టీలు విద్యా, వైద్యం ఊసఎత్తలేదు. తీన్మార్ మల్లన్న టీం నర్సింహులపేట మండల కన్వీనర్ భూక్య విజయ్ నాయక్ మాట్లాడుతూ విద్యా,వైద్యంకు 40 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉచితాలు కాదు ఇచ్చేటివి విద్యా వైద్యం , సత్వర న్యాయం సరిగా అందించడమే అసలైనా రాజకీయతత్వమన్నారు.

బీఆర్ఎస్ కు భారీ సంఖ్యలో ప్రజా ప్రతినిధుల రాజీనామా

- పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ ఇస్తూ, మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, పార్టీ ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించి బుధవారం పార్టీకి తమ రాజీనామాను ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ఓవైపున బీఆర్ఎస్ అసంతృప్తివాదుల నిరసన జ్వాలలు ఉవ్వెత్తున రగులుతున్నా ఎమ్మెల్యే దంపతులు తమ వైఖరి మార్చుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీకి తీవ్రనష్టం జరుగుతుందని, మండలంలో ఎమ్మెల్యే దంపతులు పర్యటించి దళితబంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్రూం లాంటి పథకాలు వారం, పది రోజుల్లో మంజూరు చేస్తామని మాయ మాటలు చెబుతున్నారని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కోసం గిరిజన, ఆదివాసీ, దళితులలో పాటుగా సామాన్య ప్రజలను సైతం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పడిగాపులు కాసినా రాని పథకాలు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నటువంటి సమయంలో ఏవిధంగా మంజూరు చేస్తారో పాత్రికేయుల సమక్షంలో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. పైరవీ కారులు, అక్రమ వసూళ్ళు చేసేవారికే ప్రాధాన్యత కల్పిస్తూ, పార్టీకోసం శ్రమించే వారికి గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణా ప్రాదేశిక కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాధ్ జిల్లా పార్టీ అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య లు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసలయ్య, పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సనప సోమేష్, నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు, రాసమళ్ళ నాగేశ్వరరావు, నందగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, పూసం రమేష్, పోతుగంటి సుమన్, తొట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పెంచిన నిత్యవసం సరుకుల ధరలను తగ్గించాలి

నవతెలంగాణ-కొత్తగూడ



రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజలు భరించలేనంతగా పెంచిన నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సనప పొమ్మయ్య గుజ్జు దేవేందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏఐకేఎంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిత్యవసరకుల ధరలను తగ్గించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. పెంచిన నిత్యవసర సరుకుల ధరలు, వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు బూర్క వెంకటయ్య, కొత్తగూడ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బూర్క బుచ్చిరాములు, యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న, జిట్టబోయిన రామచంద్రు, మహేందర్, జామ్లా, పిట్టల దేవేందర్, రూప్లా, రాసమల్ల శ్రీను, సిద్ధబోయిన జీవన్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ బిల్లులు డిజిటల్ పేమెంట్స్ ద్వారా చెల్లించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

విద్యుత్ వినియోగదారులు కరెంటు బిల్లులను ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి డిజిటల్ పేమెంట్స్ ద్వారా చెల్లించాలని విద్యుత్ శాఖ ఎస్పిఎం ఏడిఈ తిరుపతి సూచించారు. బుధవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో పర్యటించి విద్యుత్ వినియోగదారులకు డిజిటల్ పేమెంట్స్ పై కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులందరూ డిజిటల్ పేమెంట్స్ యాప్‌లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట జేఏఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ జి సతీష్, ఏఈ దండిగ సురేష్, సబ్ ఇంజనీర్ అనిల్‌లతోపాటు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్:

విద్యుత్ వినియోగ చార్జీలు వినియోగదారులందరూ ఆన్లైన్లోనే తమ యొక్క బిల్లులను చెల్లించాలని సూపరిండెంట్ ఆఫ్ విద్యుత్ అధికారి నరేష్ అన్నారు బుధవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో విద్యుత్ వినియోగ బిల్లుల చెల్లింపుల్లో భాగంగా గ్రామంలో వినియోగదారులందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ను అందించడానికి విద్యుత్ అధికారులు కృషి చేస్తున్నారన అందుకు తగ్గట్టుగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు అధికారులు వచ్చి బిల్లులు అడిగే దానికంటే ముందే తమ యొక్క మొబైల్ ఫోన్లలో ఆన్లైన్ చెల్లింపులు చేసి తమ యొక్క సమయాన్ని ఆదా చేసుకోవచ్చన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి ఎంపిటిసి మెరుగు మాధవి రమేష్, డి ఈ మధుసూదన్, ఏ ఈ వంశీ, ఎస్ఏఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఐదవరోజు ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌అరిగాకుటి శ్రీనివాస్ రెడ్డి తెలిపాడు బుధవారం. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, అందరూ కలిసి, సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్, ఆధ్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజ్, రామ్మూర్తి, రఘురాం, శ్రీనివాస్, నాగేశ్వరరావు, మహేందర్, రామ్మూర్తి, బాబు, సుధాకర్, యాకన్న, సతీష్ సుభాష్, స్పందన, అధ్యాపకేతర బందం సైదా, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్, మంగమ్మ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నరసింహులపేట:



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ. ఆడపడు చులందరూ సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ. ప్రకతిని ఆరాధిస్తూ, అనుబంధాలను గుర్తుచేస్తూ సాగే పూల ఉత్సవం బతుకమ్మ. తెలం గాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పే కమనీయ దశ్యం బతుకమ్మ. తెలంగాణాకే ప్రత్యేకమై, విశ్వ వ్యాప్తంగా గుర్తింపు పొందిన బతుకమ్మ వేడుకలు బుధవారం ఐదవ రోజు చేరుకున్నది బతుకమ్మ వేడుకలు నుండి బతుకమ్మ వేడుకలను 9 రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలు పిత అమావాస్యనాడు ప్రారంభమై తొమ్మిది రోజులపాటు సాగుతాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యాయి. ఈ సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజులపాటు మహిళలు ప్రకతిలో దొరికే రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడి పాడి, అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించి, అందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారు అనంతరం నరసింహులపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గంగయ్య కుంట దగ్గర శనివారం విద్యుత్తు కాంతులతో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

వాడగూడెంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధి వాడగూడెం ఎస్టీ కాలనీలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చుంచుపల్లి ఆరోగ్యకేంద్రం వైద్యురాలు యమున తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 42 మందికి టైపాయిడ్, మలేరియా, డెంగ్యూ పరీక్షలను జరపగ ముగ్గురు సాధారణ జ్వరంతో ఎవరికి పై జ్వరాల లక్షణాలు లెవవని తెలినట్లు కేవలం ముగ్గురు సాధారణ జ్వర పీడితులను గుర్తించి వారికి మందులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. గ్రామంలో తిరుగుతూ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, పరిసరాల పరిశుభ్రతలపై అవగా హన కల్పించినట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పీహెచ్ఎస్ శైలజ, భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహా గొప్పది..

ఎంపీపీ గంద్రకోట సుధీర్ యాదవ్



నవతెలంగాణ - ములుగు

అన్నదానం మహా గొప్పదని ములుగు ఎంపీపీ గంద్రకోట సుధీర్ శ్రీదేవి అన్నారు. ములుగు పట్టణ కేంద్రంలోని రామాలయం లో దుర్గమాత మండపం వద్ద ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్ని దానలో కెల్లా అన్నదానం గొప్పదని పదిమంది కడుపు నింపే అదష్టం దేవుడిచ్చిన వరమని ఈ సందర్భంగా ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెరబోయిన శ్రీధర్, కందికొండ కుమార్, బోడ అంజిత్, కవ్వంపల్లి బాబు, చిక్కుల శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

భూస్వాములకు, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికలు

- రామప్ప ఆలయం మహా అద్భుతం
- సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలి
- కాంగ్రెస్‌పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ









నవతెలంగాణ- ములుగు

ఇంత అందమైన ఆలయాన్ని తాను చూడలేదని ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. ప్రియాంక గాంధీతో కలిసి రామప్ప ఆలయాన్ని సందర్శించిన రాహుల్ గాంధీ బుధవారం ములుగు జిల్లా రామానుజాపూర్‌లో జరిగిన భారీ ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. రానున్న ఎన్నికల్లో భూస్వాములకు, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికలు జరగబోతున్నాయని అన్నారు. తెలంగాణను కోల్పోయిన తరువాత, తెలంగాణ ఇచ్చిన తరువాత తెలంగాణ ప్రజలను కేసీఆర్ అన్ని విధాలుగా మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ మీ జేబుల నుంచి లక్ష కోట్లు తీశారని, ఎస్సీ, ఎస్టీలకు 2 బీహెచ్‌కే ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో విఫల మయ్యారని అన్నారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.15 లక్షల వరకు ఆరోగ్య చార్జీలు భరిస్తోందని అన్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో వరికి అధిక ధరలను ఇస్తోందని అ న్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబె ట్టుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కున్న అసైన్డ్ భూములను తిరిగి ఇస్తామని పునరుద్ఘాటించారు. తెలంగాణ ఉద్యమకారు లకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. కుంభమేళా మాదిరిగానే మేడారంను జాతీయ పండుగగా ప్రకటిస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీపడనున్నాయని, బీజేపీ గ్రాఫ్ కోల్పోయిందని విమర్శించారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజిరాంలలో బీజేపీని ఓడించబోతున్నామని అన్నారు. సోనియా అన్ని రంగాల్లో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్రం ఇచ్చార న్నారు. అనంతరం ప్రియాంకగాంధీ మాట్లా డారు. కాంగ్రెస్ హయాంలో ఐఐటీ, ఐఐఎం, ఎన్ఐటీ కాలేజీలు, ఇస్రో ఏర్పాట య్యాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 6 హామీలను అమలు చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో రిక్రూట్‌మెం ట్లన్నీ లంచా లకు అమ్ముడుపోతున్నాయని, దీంతో నిరుద్యోగ యువత ఆత్మహత్యకు పాల్పడుతు న్నదని తెలిపారు. మా ఆరు హామీలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరతాయని అన్నారు. 2023 నవంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గల్ఫ్ బాధితులకు సహకారం అందిస్తామని పున రుద్ఘాటించారు. రైతులకు ఎంఎస్‌పి ధరలను అందజేస్తామని, అర్హులైన అభ్యర్థులకు 2 లక్షల రుణాలను మాఫీ చేస్తా మన్నారు. అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి ఎస్సీ, ఎస్టీకి రూ.12లక్షలు అందజేస్తా మన్నారు. కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదించాలని సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మాణిక్రావు టాక్రే, కాంగ్రెస్ పార్టీ నేతలు బట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, మధుయాష్కి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జగ్గారెడ్డి, బలరాం నాయక్, పోడియం వీరయ్య, కొండా సురేఖ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

అధికారులు మండల అభివృద్ధికి పాటుపడాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రజిత



నవతెలంగాణ-గణపురం

మండల అధికారులు మండల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ కాబట్టి రజిత రవీందర్ అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో మండల సర్వేసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ పత్తి, మిర్చి రైతులకు మందుల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీలో నాటిన మొక్కలు 100శాతం సంరక్షించాలన్నారు. గ్రామాలలో జ్వరపీడితులు ఎక్కువగా ఉన్నారని, వారికి సరైన పరీక్షలు చేయించి జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. డెంగ్యూ జ్వరాలు అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. అంగన్వాడీ సెంటర్లలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

'ఆరోగ్య సిబ్బంది సేవలు భేష్'



నవతెలంగాణ-గణపురం

గ్రామాలలో పనిచేస్తున్న ఆశలు, ఏఎన్ఎంల సేవలు భేష్ అని ట్రైనింగ్ ప్రోగ్రాం ఏఎస్‌ఓలు దీక్ష భరద్వాజ్, దీపిక, అభిజిత్, రజత్ భాటియా, ఆర్తి మీనా అన్నారు. నాలుగు రోజుల విలేజ్ ఫౌండేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం కోసం మర్రి చెన్నారెడ్డి కేంద్రం హైదరాబాద్ నుండి ఐదుగురు ఏఎస్‌ఓలు చెల్పూర్ గ్రామ పంచాయతీకి చేరుకొని బుధవారం సమావేశమయ్యారు. ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక అంగన్వాడి కేంద్రం, ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాల, సెగ్రిగే షన్ షెడ్, క్రిమిటోరియా నర్సరీ, చెరువులను పరిశీలించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఆరోగ్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. కరోనాకాలంలో ఆరోగ్య సిబ్బంది మెరుగ్గా పని చేశారని, వారి పనితీరు వలెనే మరణాల రేటు తగ్గిందని వారి సేవలు అనిర్వచనియమన్నారు. అనంతరం వారి రోజువారి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎస్‌హెచ్‌డి గ్రూపులతో మాట్లాడి వారి లోన్లు కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-మహదేవపూర్

ప్రజా మేనిఫెస్టోని ఆదరించి పుట్ట మదన్నని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ కోరారు. మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో బుధవారం ప్రజా మేనిఫెస్టోను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాబోయే కాలంలో ఈ మంథని నియోజకవర్గంలో బహుజన బిడ్డ పుట్ట మదన్నని గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు అబద్దాల గ్యారెంటీ పథకాల మ్యానిఫెస్టోని నమ్మొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజక్క సమ్మయ్య, నాయకులు ఐలయ్య, సదాశివ్, వెంకటస్వామి వార్డు మెంబర్లు తోట మల్లక్క, వేల్పుల సురేష్, ఎస్సీ సెల్ మండల ప్రచార కార్యదర్శి తుంగ నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 5న మాదిగల యుద్ధభేరి మహాసభ : ఎమ్మార్పీఎస్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నవంబర్ 5వ తేదీన జరిగే మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు కోరారు. బుధవారం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్‌లో మండల అధ్యక్షుడు నెరపటి అశోక్ ఆధ్వర్యంలో కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడెపాక సంజీవయ్య, జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాట్లాడుతూ... ఎమ్మా ర్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు కరపత్రం విడుదల చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు 23సీట్లు కేటాయించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కెసిఆర్ చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సూచించారు. డప్పు చెప్పు వృత్తిదారులకు రూ.4000 పెన్షన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గం లో ప్రతీ దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పై అలసత్వం ప్రదర్శించిన బీజేపీ పార్టీని గ్రామాల్లో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్,జిల్లా ప్రధాన కార్య దర్శి పుల్ల సతీష్, భూపాలపల్లి నియో జకవర్గ ఇన్‌చార్జి శీలపాక హరీష్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి శీలపాక నరేష్, మండల ప్రధాన కార్య దర్శి పసుల కుమార్, మండల ఉపా ధ్యక్షులు పెరుక బాబు, మంచినీళ్ళ వైకుంఠం, నరేష్ పాల్గొన్నారు.

21న టోకెన్ సమ్మె విజయవంతం చేయాలి

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 21న సింగరేణి వ్యాప్తంగా జరిగే టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం జయశంకర్ భూపా లపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాజమాన్యం ఎన్నికల కోడ్ ను అడ్డం పెట్టుకొని లాభాల వాటా నిలిపివేసేందుకు యత్నిస్తున్నదని మండిప డ్డారు. దసరా పండగకు అడ్వాన్స్ కూడా నిలిపివేయడం దౌర్భాగ్యమని అన్నారు. దీపావళి సందర్భంగా ఇచ్చే లాభాల బోనస్ కూడా యాజమాన్యం నిలిపివేసే అవకాశం కనిపిస్తుందని వివరించారు. యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికు లకు ఇచ్చే 32 శాతం లాభాల్లో వాటా, దసరా అడ్వాన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు 20న నిరాహార దీక్ష, 21 వ ఒక్క రోజు టోకెన్ సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాతంగి. రామచందర్, సప్ప కృష్ణమూర్తి, శంకర్, ఐ శంకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న

- ఆశీర్వదించి గెలిపించండి : మడె పూర్ణిమ



నవతెలంగాణ -తాడ్వాయి

తాను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని, ఆశీర్వదించి గెలిపించాలని మడే పూర్ణిమ కోరారు. ముధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కేంద్రంలో జరిగిన మహిళల సమావేశంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మడే పూర్ణిమ మాట్లాడారు. తాను కాంగ్రెస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి గా దర ఖాస్తు చేశానని, కాంగ్రెస్ అధిష్టానం కనీసం తన అభ్యర్థనను పరిశీలించ లేదని అన్నారు. తమ కుటుంబ సభ్యులు మొదటినుండి కాంగ్రెస్ వాదులమని, తాను పార్టీల రంగు మార్చి న దాఖలాలు లేవన్నారు. తన అభ్యర్థనను పరిశీలించ నందుకు మనస్తాపానికి గురయ్యానని అన్నారు. దీంతో పోటీకి సిద్ధమైనట్టు చెప్పారు. తనను గెలిపిస్తే ములుగును అభివృద్ధి చేసి చూపిస్తానని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని పూర్ణిమ తెలిపారు.

నారాయణ కుటుంబానికి అండగా ఉంటాం

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ బంగారు నారాయణ దశదినకర్మకు బుధవారం సామాజిక న్యాయవేదిక మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, బంధు మిత్రులతో కలిసి వచ్చి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. రిటైర్డ్ టీచర్ బిఎస్ నారాయణ మన మధ్యలో లేకపోవడం బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. వెటర్నరీ రిటైర్డ్ అసిస్టెంట్ కొక్కెర సారయ్య, తుడుం దెబ్బ జిల్లా ఇన్చార్జి అధ్యక్షుడు ఎట్టి ప్రకాష్, బంగారు వినయ్, రాహుల్, వారి కుమారులు, తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుకు నేషనల్ అవార్డు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామానికి సభావాట్ నాగరాజు నాయక్ నేషనల్ అవార్డుకు అందుకున్నట్లుగా అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ వంగ కుమార స్వామి బుధవారం ప్రకటనలో తెలిపారు. అవార్డు కమిటీ నేషనల్ చైర్మన్, (బీఎస్ఏ) భారతీయ సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకష్ణ చేతులమీదుగా దేశ రాజధాని ఢిల్లీలో అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఏటా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సాహిత్యాన్ని తీసుకపోవడం కోసం బహుజన సాహి త్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ కారులకు, సంఘసేవకులకు, రచయి తలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేస్తున్నట్టు తెలిపా రు. ఈ నెల 18న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫ రెన్స్ సందర్భంగా బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డును సభావట్ నాగరాజు నాయక్‌కు అందజేసినట్లు తెలిపారు. ఆలిండియా లోని 27 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్‌కు హాజరైనట్లు చెప్పారు.

మల్లంపల్లి నూతన మండల వికలాంగుల సమితి అధ్యక్షులుగా నేరెళ్ళ రాకేష్



నవతెలంగాణ - ములుగు

మల్లంపల్లి నూతన మండల తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి అధ్యక్షులు గా నేరెళ్ళ రాకేష్ నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ తెలిపారు. మల్లంపల్లి నూతన మండలంలో ఉన్న దివ్యాంగులకు సేవ చేసినందుకు గుర్తింపుగా బుధవారం మల్లంపల్లి మండల నూతన కమిటీ ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. 26 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించాలి

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాల గురించి కార్యకర్తలు అందరూ ప్రజలకు వివ రించాలని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి సూచిం చారు. బుధవారం మండలంలోని బంగ్లాపల్లి, గుడిపాడ్, వేములపల్లి,నర్సింగపూర్, మెట్టుపల్లి, మొగుళ్ళ పల్లి, మొట్లపల్లి, గణేష్ పల్లి,కొరికిషాల, పోతుగల్లు, ఇప్పలపల్లె గ్రామాల్లో ముఖ్య నాయ కులు, కార్యకర్తలతో కలిసి ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించారు. గత ప్రభుత్వాలు చేయలేని అభి వృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం చేసి చూపిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చారని తెలిపారు. రైతు బంధుతో రైతు బాంధవుడుగా సీఎం కేసీఆర్ రైతుల గుండెల్లో నిలిచి పోయా రన్నారు. రాష్ట్రంలో ప్రతి పక్షాలకు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కోసం సీఎం కేసీఆర్ రూపొందించిన మేనిఫె స్టోను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్ష పార్టీల వారు ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజ లు నమ్మొద్దన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్య మంత్రిగా హ్యాట్రిక్ సాధిస్తాడాని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అండదండలతో ని యోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుప డినట్లు వివరించారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. ఈ సమా వేశంలో ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బలుగూరి తిరుపతి రావు, పిఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగారావు,వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటీసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొప్ప ఆలోచనలతో ముందుకు సాగాలే

బీఆర్ఎస ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



నవతెలంగాణ-మహదేవపూర్

భవిష్యత్ బాగు కోసమే యువత పని చేయాలని, గొప్ప ఆలోచనలతో ముందుకు సాగా లని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని నియో జకవర్గం మహదేవపూర్ మండలం సూరారం గ్రా మానికి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో బుధ వారం చేరారు. వారికి జెడ్పీ చైర్మెన్లు మధుకర్, జక్కు శ్రీ హర్షిని రాకేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని అన్నారు. రేపటి తరాలకు మార్గదర్శ కులుగా నిలిచే యువత నేటి సమాజంలోని వాస్తవ విషయాలపై చర్చించి ప్రజలకు అవగా హన కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని, బీఆర్ఎస్ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్య క్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాబు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, మండల నాయకులు మనోహర్, సూరారం నాయకులు పాల్గొన్నారు.

తాడ్వాయి నుండి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

జన బలమే తన బలంగా ముందుకు సాగుతున్న 'జ్యోతక్క'



నవతెలంగాణ -తాడ్వాయి

సీఎం కేసీఆర్ సంక్షేమ ఫలాలు, అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ గా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, అందులో భాగం గా బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో జెడ్పీ చైర్మన్, ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి సమక్షంలో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు దాదాపు 70 కుటుంబాలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారిని బడే నాగజ్యోతి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో చేరిన ప్రతీ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని, కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు. ఆత్మ చైర్మన్ రమణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బంగారు సాంబయ్య, నాయకులు పిన్నింటి యాదిరెడ్డి, బంగారు శ్రీరాములు, బిఆర్ఎస్ శ్రేణులు మంతెన శీను, నాగరాజు, నరేష్, ప్రవళిక, స్వరూప, లక్ష్మి, ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి గంటా మనోజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులు ఉండాలి

ఏటూరునాగారం ఐటీడీఏ : ప్రజల ఆశీస్సులు తనపై ఉండాలని తనకు ఓటు వేయా లని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి తెలిపారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ స్థలంలో కొనసాగుతున్న దేవీ నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా కమిటీ సభ్యులు బుధవారం దుర్గామాతను లక్ష్మీ అవతారంలో కనిపించే వి ధంగా ఏర్పాట్లు చేశారు. కాగా ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావుతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొన్ని వాడల్లో ఇం టింటికి తిరుగుతూ రానున్న ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు కూడా నాగజ్యోతికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువలో ఉంటా యని అన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

అనుమానస్పదంగా యువకుడు మృతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన పిట్టల రాహుల్ (22) అనే యువకుడు పంట పొ లాల్లో అనుమాస్పదంగా మృతిచెందిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రా మస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మూడు రోజులుగా రాహుల్ అదృశ్యం కాగా కుటుంబ సభ్యులు,గ్రామస్తులు గ్రామ శివారు పొలాల్లో వెతుకుతున్న క్రమంలో వరి పొలాల్లో అనుమాస్పదంగా రాహుల్ మృతిచెంది కనిపిం చాడు. కొయ్యుర్ పోలీసులకు సమా చారమివ్వ గా ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరిం చారు. వరి పంటలను అడవి పందుల తాకిడి నుంచి రక్షించేందుకు అమర్చిన విద్యుత్ తీగ తగిలి రాహుల్ చనిపోయి ఉంటాడని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుని తండ్రి పిట్టల మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నటు పోలీసులు తెలిపారు.

న్యాయం చేయాలని ఆందోళన..

అక్రమంగా పొలాల్లో అడవిపందుల బెడదకు పెట్టిన విద్యుత్ తీగ షాక్ గురై చనిపోయిన రాహుల్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతుడి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కొయ్యూర్ పోలిస్టేషన్ ముందు, ప్రధాన రహదారిపై ఆందో ళన చేపట్టారు. నిందితులపై చర్యలు తీసుకో వాలని రోడ్డుపై బైఠాయించారు. కాటారం సీఐ రంజిత్‌రావు ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



కళాశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి, తాడిచర్ల కళాశాల ప్రిన్సి పాల్ దేవరాజు ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధ వారం బతుకమ్మ సంబురాలు ఘ నంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధి కారి రవీందర్, అధ్యాపకులు ప్రవీణ్, నరేందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, స్వరూప, నరేష్,రమేష్, భరత్ రెడ్డి,రవి, జయపాల్, ఉమా మహేశ్వరి సీనియర్ అసిస్టెంట్ రాములు, సబర్డినేట్ షబ్బీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | అక్టోబర్ 19, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీలో చేరనున్న బీఆర్ఎస్ సర్పంచ్

నేడు రాహుల్, ప్రియాంక గాంధీ సమక్షంలో చేరిక

నవతెలంగాణ-గణపురం

అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో చేరనున్నారు. పరుశరాంపల్లి టీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ తాళ్లపల్లి మంజుల పిఏసిఎస్ మాజీ చైర్మన్ భాస్కర్ రావు వార్డు సభ్యులు నగరంపల్లి మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మీనారాయణ రెడ్డి పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా పరుశురాంపల్లి సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావు మాట్లాడుతూ... తమకు గుర్తింపు లేదని దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

రాహుల్ గాంధీ విజయభేరి యాత్రను విజయవంతం చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవడానికి జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన విజయభేరి బస్సు యాత్రను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య బుధవారం ఒకప్రకటనలో కోరారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ మండలంలోని బస్వాపూర్,గంగారం ఎక్స్ రోడ్,కొయ్యూర్ మీదుగా మంథని పెట్రోల్ బంకు వరకు బస్సుయాత్రగా వస్తున్నారని,ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు మండల కాంగ్రెస్ అన్ని గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు. ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అన్ని అనుబంధ సంఘ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు



ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో రిటర్నింగ్ ఆఫీసర్ ఐటీడీఏ పీఓ అంకిత్‌తో కలిసి శాసన సభ ఎన్నికల నిర్వహణ పై, పోలింగ్ ముందు రోజు పోలింగ్ రోజు ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ విధుల కోసం సిబ్బందిని నియమిస్తూ ఎన్నికల విధుల పట్ల వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో టాయిలెట్స్, ర్యాంపులు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తక్షణమే సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఎన్నికల రోజు సిబ్బంది పోలింగ్ కేంద్రాలలో బస చేయుటకు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేయలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) డీఎస్ వెంకన్న, ఆర్డీఓ కే సత్యపాల్ రెడ్డి, డీఆర్డీఓ నాగ పద్మజ, సీఈఓ ప్రసూనరాణి, డీపీఓ వెంకయ్య, కలెక్టరేట్ ఏవోప్రసాద్, ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం తహసీల్దార్ సంధ్యారాణి, ఏపీడీ, ఎంపీడీవోలు, ఎన్నికల సిబ్బంది విజయ్‌కుమార్, అనిస్ ఫాతిమా పాల్గొన్నారు.

అనుమతి పొందిన తర్వాతనే...

ప్రచార సామాగ్రి ముద్రించాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ- ములుగు

అనుమతి పొందిన తర్వాతనే ప్రచార సామాగ్రి ముద్రించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో అంకిత్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డిఎస్ వెంకన్నతో కలసి ఎన్నికల ప్రక్రియలో బాగంగా ప్రచారం కొరకు ముద్రించే కరపత్రాలు, పోస్టర్స్ తదితర అంశాలలో తీసుకోవాల్సిన అనుమతులపై ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రింటింగ్ చేయించే ప్రచార సామాగ్రి, ఫ్లెక్సీలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నేతృత్వంలోని మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా ముందస్తు అనుమతి పొందాలని అన్నారు.



ప్రచురించే ప్రచార సామాగ్రి ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణల సంఖ్య ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా అట్టి ప్రచార సామాగ్రి పై ప్రచురించాలని తెలిపారు. ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన మ్యాటర్ ను నిర్ణీత ప్రోఫార్మలలో సమర్పించాలని, అట్టి వాటిని ఎంసిఎంసి కమిటీ పరిశీలించి 24 గంటలలోగా అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ దుకాణాల యజమానులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం తహశీల్దార్ సంధ్యారాణి ఎన్నికల సిబ్బంది విజయ్‌కుమార్, అనిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు.....



నిరుపేద వృద్ధులకు అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధుల కోసం చేపట్టిన కంటి ఆపరేషన్ల ప్రక్రియ ప్రజల నుండి మంచి ఆదరణ వస్తోంది. దీంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి , మంథని నియోజక వర్గం నుండి సుమారు 260 మందిని తన సొంత ఖర్చులతో బస్సులు ఏర్పాటుచేసి కరీంనగర్ లోని కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి టెస్టులు నిర్వహించారు. కంటి ఆపరేషన్లు చేయించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి అలాగే వారం రోజులపాటు వారితోనే ఉంటూ వారి బాగోగులు చూసుకుంటూ వారికి పాలు బ్రెడ్, పండ్లు, ఆహారం అందజేస్తున్నారు. చైర్మన్ అయిలి మారుతీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఫౌండేషన్ సభ్యులు బల్ల శ్రావణ్, చింతకింది రాజు, బల్ల సంతోష్,నగేష్, రాజు అన్నారు.



ప్రభత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-మంగపేట

గురువారం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ పండుగ వేడుకలను ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడే విధంగా చక్కటి వస్త్రధారణతో, కళాశాలకు విచ్చేసి కళాశాలలో స్వయంగా వారే బతుకమ్మలను తయారు చేసుకుని బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం ప్రిన్సిపాల్ వెంకటయ్య మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు, భావి తరాలకు తెలియజేయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యాస.రేణుకాదేవి, జన్నపురెడ్డి జ్యోతిర్మయి, మండల సంతోష్ కుమార్, మాలోత్.లక్ష్మణ, పాగి.అనిల్ కుమార్, జె.రవీంద్ర నాయక్, బి. శ్రీనివాస్, మంతెన.చిరంజీవి, వందన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు..

శ్రీధర్‌బాబు గెలుపునకు కృషి చేయాలి..

నవతెలంగాణ-మహాదేవపూర్

రాబోయే ఎన్నికలలో మంథని నియోజక వర్గంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపునకు ప్రతి కార్యకర్త కషిచేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మండలంలోని బెగళూరు గ్రామంలో మంగళవారంరాత్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో లిప్రకటించిన 6గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ, నియోజకవర్గ అభివద్ధి శ్రీధర్ బాబుతోనే సాధ్యమవుతుందని ప్రజలకు తెలపాలని సూచించారు. రాబోయే 45 రోజులు ఎంతో కీలకమని కార్యకర్తలు అందరూ సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ పక్షానప్రచారం నిర్వహించి శ్రీధర్ బాబు గారి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బెగళూరు కాంగ్రెస్ నాయకులు రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ సెల్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడిగా ఏజాస్ అహ్మాద

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఏజాస్ అహ్మాద నియామకమయ్యారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు మహాదేవపూర్ గ్రామానికి చెందిన ఎజాస్ అహ్మద్‌ను మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా బుధవారం నియమించారు. అనంతరం ఎజాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, శ్రీధర్ బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కషి చేస్తానని అన్నారు. మైనార్టీ సెల్ అధ్యక్షునిగా నియమించిన ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రి,మంథని శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, శ్రీను బాబు మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఫజల్ అహ్మాద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సీనియర్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లకి, మైనార్టీ సెల్ నాయకులకి, ఎన్ఎస్‌యుఐనాయకులు, తదితరులకు ధన్యవాదాలుతెలిపారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాజకీయ పార్టీలు పాటించాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

నవతెలంగాణ - ములుగు

ఎన్నికల ప్రవర్తన నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డిఎస్ వెంకన్న లతో కలసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ఖర్చులు, ఎన్నికల నియమావళి పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఉల్లంఘనకు పాల్పడరాదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి లో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచార వివరాలను తెలియజేయాలని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, సందేహాలు ఉంటే సంప్రదించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ వివరాలను మీడియా ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయడం జరుగుతున్నదని అన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టే ముందు సంబంధిత ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. అసంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి కి 40 లక్షల రూపాయల వరకు ఖర్చు పరిమితి ఉందని, ఖర్చుచేసే ప్రతి పైసా ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ తీసి అందులోనుండే ఖర్చు చేయాలని అన్నారు. ఎన్నికల ఖర్చుల పుస్తకాన్ని నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్లో బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిన జమలు, ఉపసంహరణలు, నగదు లావాదేవీలు ఖర్చుల రసీదు ల వివరాలు పూర్తిగా నమోదు చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని సహాయ ఎన్నికల పరిశీలకులు షాడో రిజిస్టర్లో నమోదు చేస్తున్న లెక్కలతో సరి చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార అనుమతుల కొరకు కలెక్టరేట్లో నెలకొల్పిన సువిధ సెల్ కు లిఖితపూర్వకంగా కనీసం 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అన్ని అనుమతులు సువిధ ద్వారానే జరుగుతాయని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించినట్లు సమాచారం ఉంటే ఫోటోలు, వీడియోలను ఈసిఐ కల్పించిన సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రసార ప్రకటనలను జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు ధ్రువీకరణ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్



కాళేశ్వరం లోని అమ్మ భవాని కమిటి వారు ఏర్పాటు చేసిన దుర్గ భవాని అమ్మవారి వద్ద కాళేశ్వరం ఎస్ ఐ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది. గ్రామ ప్రజలు 300 మంది హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భవానికమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయ అనుబంధ ఆది ముక్తేశ్వర ఆలయ నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన త్వరలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆది ముక్తేశ్వర ఆలయ ధ్వజ స్తంభ ఇత్తడి తొడుగులను కలరింగ్ చేయుటకు తొలగించినట్లు తెలిపారు. దీంతో ధ్వజస్తంభాన్ని పరిశీలించగా ధ్వజస్తంభం పూర్తిగా దెబ్బతిని జీర్ణావస్థకు చేరినట్లు త్వరలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపనకు దేవస్థాన ధర్మకర్తల మండలి అర్చక స్వాములతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వాడగూడెం నివాసి గట్టిపల్లి రాజేష్ కుటుంబానికి బుధవారం శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిష నాగ రమేష్ ఐదువేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సంధర్బంగా నాగ రమేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న సాటి మనిషికి సాయం చేయడంలో ఆనందం వుంటుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు తన వల్ల వీలైనంత సాయం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిశ ఆది, బాడిశ నవీన్,ఇందారపు రమేష్, మునిగల మహేష్ ,కొమరం నితిన్, కొమరం శివాజీ, చౌలం బాబు, గ్రామస్తులు బొగ్గుల కృష్ణమూర్తి, కొమరం ఈశ్వరమ్మ, గట్టుపల్లి శీను , గట్టుపల్లి అర్జున్ , గట్టుపల్లి నాని, దబ్బగట్ల బాబు, సున్నం వంశీ ,యస్కె వజీర్ గట్టిపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ సభకు భారీ బందోబస్తు

మండలం నుండి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-గణపురం

వెంకటాపురం మండలం రామంజపురం గ్రామంలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మైలారం, గాంధీనగర్, బుర్ర కాయల గూడెం, ఘనపురం, వెల్తురుల పల్లి క్రాస్, రామంజపురం, చెల్పూర్. గ్రామాలలో భారీగా పోలీసుల మోహరించారు. గణపురం ఎస్ఐ సాంబమూర్తి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పర్యవేక్షించారు వీఐపీలు బహిరంగ సభకు వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు జరగకుండాపై అధికారుల సూచన మేరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా గణపురం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమావేశానికి భారీగా తరలి వెళ్లారు. గణపురం సాయిబాబా గుడి నుండి రామంజపురం సమావేశానికి బైక్ ర్యాలీగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ. ప్రియాంక గాంధీ. గణపురం మీదుగా చేల్పూర్ కేటీపీపీ గోదావరి గెస్ట్ హౌస్‌లో బస చేయనున్న నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. గోదావరి గెస్ట్ హౌస్ లోకి ఎవరిని పంపించకుండా పోలీసులు ఆదినం లోకి తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు మొట్టమొదటిసారిగా గణపురం జన్కో గెస్ట్ హౌస్ లో బస చేయనున్న నేపథ్యంలో భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు భారీ ఏర్పాట్లు చేస్తున్నాడు. గణపురం మండలానికి చెందిన గండ్ర సత్యనారాయణ రావు ఆయన మండలంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ఆయనతోపాటు పలువురు రాష్ట్ర నాయకులు ఉండడంతో సత్యానారాయణరావు ఎలాంటి లోపాలు తలెత్తకుండా స్వయంగా ఆయనే దగ్గర ఉండి ఏర్పాట్లు పరిశీలిస్తున్నాడు. భూపాలపల్లి నియోజకవర్గం నుండి అన్ని మండలాల గ్రామాల ప్రజలను బహిరంగ సభకు వెళ్లేందుకు ముమ్మా రంగ ఏర్పాట్లు చేశాడు..

జెన్కో గెస్ట్ హౌస్ చేరుకున్న రాహుల్ గాంధీ

నవతెలంగాణ-గణపురం

వెంకటాపురం మండలం రామంజాపురం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సమావేశానికి హాజరైన రాహుల్ గాంధీ సమావేశం రాత్రి 7:20కి ముగిసింది. దీంతో రాహుల్ గాంధీ భారీ బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో వెళ్తుర్లపల్లి గణపురం గాంధీనగర్ కర్కపల్లి చెల్పూర్ మీదుగా జన్కో గోదావరి గెస్ట్ హౌస్ చేరుకున్నారు. గెస్ట్ హౌస్ సమీపంలో భారీ సెక్యూరిటీ ఉండడంతో ఎవరిని లోనికి అనుమతించలేదు. గోదావరి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. అనంతరం గెస్ట్ హౌస్‌లో బస చేశారు.

తాడ్వాయి మండలాన్ని ములుగు రెవెన్యూ డివిజన్‌లో కలపాలి

నవచైతన్య యూత్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రాజ్ కుమార్

నవతెలంగాణ- తాడ్వాయి



పరిపాలన సౌలభ్యం దష్ట్యా తాడ్వాయి మండలాన్ని ములుగు రెవెన్యూ డివిజన్లో కలపాలని బుధవారం నవ చైతన్య యూత్ రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్ స్థానిక తహసిల్దారు తోట రవీందర్ కు వినతి పత్రం అందించి మాట్లాడారు. తాడ్వాయి మండలాని ములుగు జిల్లాలోని అన్ని సౌకర్యాలు ఉంటాయి కనుక తాడ్వాయి మండలాన్ని ములుగు రెవిన్యూ డివిజన్ లో ఉంచాలని డిమాండ్ చేశారు. తాడ్వాయి మండల ప్రజలకు, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ గారితో ఏమైనా పని ఉంటే మనం మొదటగా ఏటూర్ నాగారం ఆర్డిఓ గారిని కలిసి, మళ్లీ ములుగు తిరిగి వెళ్లాల్సి వస్తుందని అదే, ములుగు రెవెన్యూ డివిజన్ అయితే అక్కడే %క్ష్మణఉ% గారిని కలుస్తాము సమస్య పరిష్కరించ పడకపోతే కలెక్టర్ గారితో పని చేసుకోవడానికి వీలుగా సులభంగా వెళ్లిన రోజే పని పూర్తి అయ్యేవిధంగా ఉంటుందని తెలిపారు. మిగతా 5 మండలాలకు ఏటూర్ నాగారం కేంద్రంగా ఉంటుంది. కాబట్టి అక్కడి ప్రజలకు %క్ష్మణఉ% ఆఫీసులో పని కాని యెడల ములుగు వెళ్లడం వల్ల వాళ్లకు ఏమీ సమస్య ఉండదు. కానీ మన తాడ్వాయి మండల ప్రజలు ఏటూర్ నాగారం వెళ్లి అక్కడ కానీ ఎడల మళ్లీ వెనక్కి ములుగు కు తిరిగి రావాల్సి వస్తుంది. మన తాడ్వాయి మండలంలోని దూర ప్రాంత గ్రామాలైన కాల్వపల్లి నార్లాపూర్, బయ్యక్కపేట, వెంగలాపూర్, లింగాల, బంధాల, కొడిశల గ్రామాల ప్రజలు ఏ అవసరానికైనా పసరకి, ములుగుకి వెళ్తాము. రంగాపూర్ బీరెల్లి, కాటాపూర్ దామరవాయి వంటి గ్రామ ప్రజల పరిస్థితి వాళ్లకు జరగబోయే సమస్య అంతా ఇంతా కాదు వాళ్లకు అక్కడ ఆఫీస్ లో పని కాకపోతే తిరిగి మళ్ళీ ములుగుకు వెళ్లాలంటే ఆ రోజు ఇంటికి వచ్చి మరుసటిరోజు ములుగుకు వెళ్ళాలి. అంటే ఒక రోజులో మన సమస్య పరిష్కరించబడదు. అంటే ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ అయితే మన మండల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. ములుగు రెవెన్యూ డివిజన్ లో ఉంచాలని డిమాండ్ చేశారు.మండలంలోని ప్రజలం కొంత సమయాన్ని వెచ్చించి పోస్టల్ కార్డు ద్వారా అదేవిధంగా గ్రామసభ తీర్మానాల ద్వారా, ప్రతికల, సంఘాలు వారి వారి కుల సంఘ తీర్మానాల ద్వారా, వివిధ రాజకీయ పార్టీలు తమ తమ లెటర్ ప్యాడ్ ద్వారా కలెక్టరేట్ గారికి విన్నవించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి పిఏసిఎస్ డైరెక్టర్ లింగ చారి, కాయితి కష్ణ చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారమే డిఎస్పి లక్ష్యం

రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



బహుజన రాజాధికారమే ధర్మ సమాజ్ పార్టీ లక్ష్యమని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అగ్రకుల పార్టీలను ఓడించి డిఎస్పి అభ్యర్థి కొత్తూరి రవీందర్ కు టార్చ్ లైట్‌పై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు... తెలంగాణలో మూడు కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనే లక్ష్యంగా ధర్మ సమాజ్ పార్టీ పురుడుపోస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అణగారిన కులాలు స్వీయ రాజకీయ చైతన్యంతో, స్వీయ శక్తితో రాజ్యం సాధించాలని పిలుపునిచ్చారు. ఇదొక్కటే వారి తరతరాల బానిసత్వానికి, అంతులేని దుఃఖానికి, పేదరికానికి విరుగుడు అన్నారు. అగ్రకుల పార్టీలు ప్రవేశపెట్టిన గ్యారంటీలు వద్దన్నారు. 90 శాతం ఉన్న అణగారిన కులాలకే, అంతే నిష్పత్తి ప్రకారం అధికారంలో భాగస్వామ్యం కల్పించాలని, అదే ప్రజాస్వామ్యమని, అదే గణతంత్ర రాజ్యమని, రాజ్యాంగ ధర్మబోధ చేస్తూ అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రాంత చరిత్రలో ఇంత భారీ స్థాయిలో అణగారిన కులాల విముక్తి కోసం, వారి రాజ్యాధికారం కోసం డి.ఎస్.పి పోరాటం చేస్తుం దన్నారు.రాజకీయ యుద్ధానికి భారత రాజ్యాంగం అందించిన ఆయుధాలున్నాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఓటే ఖడ్గంగా యుద్ధం చేద్దామని పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తూరి రవీందర్ ను అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు రవీందర్, రాజ్ కుమార్, దశరథం, అశోక్, గొట్టే సుభాష్ , ఓంకార్ రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నైనాల కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని నైనాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ మేరకు నైనాల గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి బుధవారంతెలిపాడు. నూతన గ్రామ పార్టీ అధ్యక్షులు యాసం యాకయ్య ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య శివార్ల ఉప్పలయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల అజయ్ ప్రధాన కార్యదర్శి శివార్ల లక్ష్మయ్య కార్యదర్శి ఆకుల అనిల్ సహాయ కార్యదర్శి ఏర్పుల మహేందర్ కోశాధికారి ఆకుల వెంకన్న ఏర్పుల వీరస్వామి మైనార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఇమామ్ మహిళా గ్రామ పార్టీ అధ్యక్షులు ఏర్పుల యాకలక్ష్మి సైదులు వీరితో పాటు గ్రామ సీనియర్ నాయకులు నాయిని శ్రీపాల్ రెడ్డి యాసం యాకయ్య డైరెక్టర్ పెరుమాండ్ల యాదగిరి హొటల్ వెంకన్న చిన్న వెంకన్న దండంపెల్లి సోమయ్య యూత్ నాయకులు ఆకుల రాజు పెరుమాండ్ల నరేష్ దొనికెని సందీప్ ఏర్పుల మధు చివార్ల గణేష్ ఏర్పుల వినయ్ ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ పెరుమండ్ల సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు ముడుపు కట్టిన దివ్యాంగులు

నవతెలంగాణ-తరిగొప్పుల



జనగామ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని జనగామ జిల్లా నవ తెలంగాణ దివ్యాంగుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పంతులు ప్రభాకర్ కార్యవర్గ సభ్యులతో మండల పరిధిలోని సోలిపురం గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ దేవతకి బుధవారం ముడుపు కట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రజలందరూ మన ప్రియతమ నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, అధికార ప్రతినిధి రాజు, నర్మేట మండల అధ్యక్షుడు మోడెమ్ రాజు, జిల్లా గ్రాడ్యుయేట్ అధ్యక్షులు శ్రీధర్, కనకయ్య, రవి, అబ్బాస్, దేవయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ యాప్‌తో కరెంటు చెల్లింపులకు అవకాశం

నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్

ప్రతినెలా కరెంటు బిల్లును చెల్లించాలంటే విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరిగి గంటల కొద్దీ లైన్‌లో నిలబడాల్సి వచ్చేదని, ప్రస్తుత కాలంలో మొబైల్ యాప్‌తో కరెంటు చెల్లింపులకు అవకాశం సులభతరమైందని విద్యుత్ శాఖ డీఈ హుస్సేన్ నాయక్ అన్నారు. ఆన్ లైన్ ద్వారా విద్యుత్తు బిల్లులు చెల్లింపులు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో లైన్ మెన్ గబ్బెట సుధాకర్ ఆధ్వర్యంలో 60 సర్వీసులకు పైగా ఆన్ లైన్ ద్వారా చెల్లింపులు చేయించారు. అనంతరం డీఈ మాట్లాడుతూ మన చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలని అన్నారు. ఇంటి నుంచే విద్యుత్ బిల్లులను సులువుగా చెల్లించవచ్చు. గృహ, వ్యాపార, వాణిజ్య కరెంటు బిల్లులు చెల్లించేందుకు వినియోగదారులు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా చెల్లింపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించే అవకాశం కల్పిస్తున్న తరుణంలో ఈ మేరకు అధికారులు ఇప్పటికే ఊరూరా అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేశారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ చంద్ర మోహన్, జేఏఓ రాఘవేందర్, లైన్ మెన్ సుధాకర్, జేఎల్ఎం అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటిని కలిసిన గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండల కేంద్రంలోని మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో రాహుల్ గాంధీ గారు , ప్రియాంక గాంధీ చేపట్టిన బస్సు యాత్రకు వెళ్తున్న మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గూడూరులో కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి,గుండెంగా సర్పంచ్ రవిసింగ్ రాథోడ్,మండల నాయకులు చీకటి శ్రీనివాస్, గోపగాని మహేందర్,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్,మాలు నాయక్,సంజయ్,ఈరు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నున్న నారాయణ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ -కురవి



సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ నున్న నారాయణ 7వ వర్ధంతి వేడుకలను బుధవారం సిపిఎం పార్టీ మండల నాయకులు , కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఆమెడ నాగయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్లపు సుధాకర్ లు మాట్లాడుతూ నున్న నారాయణ మహబూబాబాద్ జిల్లాలో కష్టజీవులు, పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడ్డారని, ప్రధానంగా రైతాంగ సమస్యల పై అనేక పోరాటాల ఉద్యమాలు నిర్వహించిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. అంతేకాకుండా పేదల సమస్యల కోసం ఆయన చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని రాబోయే కాలంలో కమ్యూనిస్టు ఉద్యమాల్ని బలోపేతం చేస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని రాబోయే శాసనసభ ఎన్నికల్లో రైతులు కష్టజీవులు బడుగు బలహీన వర్గాల వ్యతిరేకంగా పనిచేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రైతులకు రుణమాఫీ పేరుతో కేసీఆర్ మోసం చేశాడని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బానోత్ సీతారాం నాయక్,కట్ల కష్టయ్య, గంధసిరి జ్యోతిబసు, పద్మబత్తిని వీరభద్రం, మల్లమ్మ, చిన్నం శ్రీను, శ్రీను, నిమ్మశెట్టి మురళి, భవాని, బుడమ లక్ష్మీఏశోద, . సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు..

30 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ- దంతాలపల్లి

అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్లులో సుమారు 5 గంటల సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు మండల కేంద్రంలో పిడిఎస్ బియ్యం అశోక్ లేలాండ్ వాహనంలో కలెక్షన్ చేసుకుని వెళుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు వెళ్లి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుబడ్డవారిని విచారించగా శాలి గౌరారం గ్రామానికి చెందిన కొత్తూరు పరమేష్, పుట్ట బంతి తిరుపతి, కాటమరాజు ముగ్గురు వ్యక్తులుగా గుర్తించి, వారు ప్రజల నుండి తక్కువ దరకు బియ్యం కొనుక్కుని వెళ్తుండగా 30 క్వింటాలు బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందని అన్నారు.వాటి విలువ సుమారు 60 వేల రూపాయలుగా ఉంటుందని, బియ్యం తరలిస్తున్న వాహనంతో పాటు స్ప్లెండర్ బైక్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రాములు తండా వాసుకి డాక్టరేట్ ప్రధానోత్సవం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని రాములుతండ గ్రామానికి చెందిన ధరావత్ శ్రీనివాస్ కు హైదరాబాద్ జేఎన్టీయూలో డాక్టర్ ప్రదానోత్సవం స్వీకరించారు సీనియర్ ప్రొఫెసర్ ఏవి ఎస్ ఎస్ కుమారస్వామి గుప్తా పర్యవేక్షణలో సెంటర్ ఫర్ ఎనర్జీ స్టడీస్ లో రీనబుల్ ఎనర్జీ ఉపయోగిస్తూ చేసిన ప్రయోగంలో మంచినీటి వారి శుద్ధికరణ విజయవంతమైంది ఈ ప్రయోగంతో జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీలో డాక్టర్ ప్రధానోత్సవం చేశారు శ్రీనివాస్ ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు గూడూరు మండల కేంద్రంలోని అరవింద హైస్కూల్లో ,ఇంటర్ నర్సంపేటలో సిద్ధార్థ జూనియర్ కాలేజ్, బీటెక్ ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ వరంగల్, ఎంటెక్ జేఎన్టీయూ కూకట్పల్లి హైదరాబాద్, పీహెచ్డీ జేఎన్టీయూ పూర్తి చేశారు డాక్టర్ ప్రధానోత్సవం రావడం పట్ల శ్రీనివాస్ స్నేహితులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు

ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కుందారం గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం భవనం బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం బత్తుల బిక్షపతి అధ్యక్షతలో నిర్వహించి పాడి రైతుల పశువులకి గాలి కుంటి వ్యాధి వ్యాక్సిన్ వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ భవనందారెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ 5000 ఆర్థిక సాయం

నవతెలంగాణ-నెల్లికుదురు



మతి చెందిన కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరామర్శించి రూ 5000 ఆర్థిక సహాయాన్ని అందించినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబోయిన శ్రీనివాస్ తెలిపాడు మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మతి చెందిన గాదరి బక్కయ్య కుటుంబాన్ని సందర్శించి ఓదార్చి మనోధైర్యంపై కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన చెందడం బాధాకరమని అన్నారు ఆయన ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని ప్రతి ఒక్కరికి సహాయకుడిగా ఉండేవాడని అన్నారు మన కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు కషి చేస్తానని అన్నారు మతి చెందిన కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ మండలం అధ్యక్షులు జెల్ల యాకయ్య గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పిడుగు రాము దర్శనం ప్రశాంత్. పెరుమాండ్ల మహేష్ .తెప్ప శ్రీకాంత్.వేంకటయ్య రాములు. గణేష్ సాగర్.ముకేశ్.సంతోష్ .మల్లయ్య సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: జెడ్పీ ఫ్లో లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని జెడ్పీ ఫ్లోర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు బుధవారం మండలంలోని పోలేపల్లి గ్రామ శివారు చంద్ర తండా కు చెందిన టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి గిరిజన యువ విభాగం నాయకుడు భాస్కర్ కుటుంబ సభ్యుల ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జనార్దన్ రాజు, టిఆర్ఎస్ నాయకులు పెరటి యాకూబ్ రెడ్డి, తండ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, సర్వన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అట్ల బతుకమ్మ పండుగ వేడుకలు



నవతెలంగాణ-గార్ల

బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం 5వ రోజు అట్ల బతుకమ్మ ఉత్సవాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వెంకటేశ్వర ఆలయం సమీపంలో వివిధ రకాలైన పూలతో అలంకరించిన గౌరమ్మలతో పేర్చిన బతుకమ్మ లను ఒక చోట ఉంచి మహిళలు, యువతులు, చిన్నారులు సామూహికంగా పాటలు పాడుతూ నత్యాలు చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అట్ల బతుకమ్మ వేడుకల సందర్భంగా వివిధ గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, మండలంలోని ఆయా పంచాయతీ ల సర్పంచ్ లు,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు ఉన్నారు.

గార్ల:

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సాంప్రదాయలకు నిలయంగా మారిన బతుకమ్మ ఉత్సవాల వేడుకలలో భాగంగా స్థానిక జూనియర్ కళాశాలలో బుధవారం ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడి బతుకమ్మ లను నీటిలో వదిలారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ తెలంగాణ లో ఆడపడుచులు అత్యంత ఆనందోత్సాహాలతో కోలాహలంగా జరుపుకునే బతుకమ్మ పండుగ బతుకమ్మ పండుగ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏ ప్రసాదరావు, జి రఘుబాబు, ఆనంద్ కుమార్, వేముల రవీందర్, సత్యనారాయణ, జి సోమన్న, బి జోగ్యా, టీ నాగేశ్వరరావు, జి రాంబాబు, జి సుజాత, యు శ్రీనివాస్, ఏ స్రవంతి, ఎన్ సంధ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ జి విమల, డి ఎన్ జి పి అంబేద్కర్, రాజశేఖర్,సత్యనారాయణ ముత్తయ్య, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:

మండలంలోని గ్రామ గ్రామాన సద్దుల బతుకమ్మ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో గ్రామ సర్పంచులు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్ తదితర ఏర్పాట్లు చేశారు. గ్రామ గ్రామాన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



తనిష్క్ బంగారు వజ్రాభరణాల స్టోర్ తొమ్మిది ఫీట్ల పువ్వుల బతుకమ్మతో ఘనంగా సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న తనిష్క్ బంగారు, వజ్రాభరణాల స్టోర్‌లోబుధవారం తనిష్క్ ఆధ్వర్యంలో 9ఫీట్లతో అలంకరించిన బతుకమ్మ ఏర్పాటుచేసి సంబరాలు జరిపారు. తనిష్క్ వరంగల్ ఫ్రాంచేజ్ యశోద నారాయణరావు జిల్లా ప్రజలకు, వినియోగదారులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. తనిష్క్ బాధ్యులు మాట్లాడుతూ ఒక్క అమ్మకాలు మాత్రమే కాకుండా అమ్మకాల అనంతరం కస్టమర్ల బాండింగ్‌తో వినుతమైన ఈవెంట్స్ జరుపుతున్నామన్నారు. తెలంగాణలోనే ప్రత్యేకమైన బతుకమ్మ సంబరాలు కస్టమర్ల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తనిష్క్ కస్టమర్లు పెద్దఎత్తున పాల్గొని సాంప్రదాయ బద్ధంగా ఆడిపాడారు.

'చైతన్య'లో బతుకమ్మ పండుగ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ, కిషన్ పురలోని చైతన్య (డీమ్డ్ టుబి విశ్వవిద్యాలయం)లో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యాపకురాళ్లు, విద్యార్థినీలు కలిసి రకరకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి, అందరూ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఒకదగ్గర పేర్చి ఆట, పాటలతో, కోలాటాలతో అలరించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణం రంగవల్లులతో ఇంద్రధనస్సును తలపించింది.. అధ్యాపకురాళ్ళు విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలో బతుకమ్మ పాటలతో మా బతుకులను చల్లంగా చూడు తల్లి అని ప్రార్ధించారు. ఈ వేడుకలో విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ జి.దామోదర్‌చ ఓయస్డి డాక్టర్ కె.వీరవెంకటయ్య, డీన్‌అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ యస్.కవిత, డీన్, అడ్మిషన్స్ ప్రొఫెసర్ ఎస్.సుమ, డీన్, ఫాకల్టీ ఆఫ్ సైన్స్, ప్రొఫెసర్ సుందర్‌రామ్, ప్రొఫెసర్ జి.శంకర్ లింగం, డీన్ ఫాకల్టీ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ వి.మల్లికార్జున్, డీన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానం విద్యావ్యవస్థకు గొడ్డలిపెట్టు

- పేద, మధ్యతరగతి వర్గాలకు విద్యను దూరం చేసేందుకే ఎన్ఈపీ
- రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మార్క శంకర్ నారాయణ



నవతెలంగాణ-హసన్ పర్తి

రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు, ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 లోపాలపుట్ట అని రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మార్క శంకర్ నారాయణ అన్నారు. బుధవారం రోజు హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట లోని మిత్ర కన్వెన్షన్ హాల్ లో రెండవ రోజు జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా మణికంఠ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గా బాణోత్ రఘురాం, కాసోజు నాగజ్యోతి లు అధ్యక్షత వర్గంగా వహించగా "జాతీయ విద్యా విధానం 2020 - దాని ప్రభావం" అనే అంశంపై డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి పేద, మధ్యతరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర జరుగుతుందని, దానిలో భాగంగానే జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్యా కార్పొరేటీకరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని కేంద్ర బిజేపీ ప్రభుత్వం చూస్తుంద ని, దేశంలో జాతీయ విద్యావిధానం వల్ల దాదాపు 90 శాతం విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ లకు, సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య విద్యార్థి కేంద్ర బిందువుగా ఉండాలికాని ఈ ఎన్ఈపిలో ఉపాధ్యాయుడు కేంద్ర బిందు వుగా ఉండాలని ఉందని ఇది ప్రమాదకరమని అన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విద్యా కేంద్రీకరణ చేస్తోందన్నారు. ప్రాచీన సనాతన భారతీయ జ్ఞాన పరంపర, ఆలోచనల

మార్గదర్శనములో ఈ విద్యావిధానం ఉంటుందని చెప్పింది కాని జ్యోతిబాపూలె, సావిత్రిబాయి పూలె, సాహు మాహారాజు, డాక్టర్‌బీఆర్.అంబేడ్కర్,పెరియార్‌ల ఆలోచనలను తీసుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ విద్యా విధానం, భారత దేశ భిన్నత్వంలో ఏకత్వానికి బదులు, విద్యాకాషాయికరణకు బాటలు వేస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్స్ గురించి ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. సామాజిక న్యాయం అనే మాట భూతద్దం పెట్టి వెతికినా ఎక్కడా కూడా కనపడదన్నారు. ఖాళీగా ఉన్న లక్షలాది ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు భర్తీకి ఎలాంటి భరోసా ఇవ్వలేదని తెలిపారు. ఈ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను, విదేశీవిశ్వవిద్యాలయాలను అనుమతిస్తారు. మండలంలో, జిల్లాల్లో ఉన్న కాలేజీల ప్రవేశాలకు దేశమంతటికి వర్తించేలా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్.టి.ఎ) ద్వారా ఒకే పరీక్ష జరుగుతుందని దీనిద్వారా స్థానికత సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని అన్నారు.

నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సులో ప్రతి సంవత్సరం చదువు ఆపేసుకునే అవకాశం ఇచ్చిందని, దానిలో భాగంగా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సర్టిఫికెట్ ఇస్తారని, దీనివల్ల అణగారిన వర్గాల విద్యార్థులు, విద్యను మధ్యలో వదిలేసే ప్రమాదం వుందని ఆవేదన వ్యక్తంచేశారు. భారత రాజ్యాంగ నేపథ్యం లోనే విద్యావిధానం రూపొందించాల్సిన అవసరం ఉందని అయన అన్నారు. అసమానతలతో నిండియున్న భారత సమాజం పురోగమించాలంటే కామన్ పాఠశాల విద్య ఒక్కటే పరిష్కారమన్నారు. ఈ సందర్భంగా ఎన్ఈపి - 2020 పై ఆయన పాట రాసి ఆలపించిన గేయం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. అదేవిధంగా మరో టీచర్ అరుణ్ కుమార్ "జాతీయ విద్యా విధానం 2020 - దాని ప్రభావం" అనే అంశంపై క్లాస్ బోధిస్తూ మాట్లాడుతూ దేశంలో ఆర్థిక మిక్స్ డ్ ఎకానమీ వల్ల దేశానికి నష్టం జరిగిందని, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో, కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ చేస్తున్నారని, కంపెనీలు ప్రభుత్వ పరిధిలో వుండాలని అన్నారు. విజ్ఞాన దర్శిని కన్వీనర్ రమేష్ "వైజ్ఞానిక దక్పథం-విద్యార్థులు" అనే అంశంపై క్లాస్ బోధిస్తూ మాట్లాడుతూ మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దక్పథంతో ఆలోచించడం ద్వారనే మూఢ నమ్మకాలను నిర్మూలించవచ్చని అన్నారు.

ఏఐపిఎస్ ప్రచురించిన పుస్తకం ఆవిష్కరణ

ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం(ఏఐపిఎఫ్) అధ్వర్యంలో ప్రచురించిన చలసాని వాసుదేవరావు రాసిన పరిణామ వాదం పుస్తకాన్ని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు తక్కళపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ శంకర్ నారాయణ, అరుణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్ లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వంతో కలిసి అవిష్కరించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కర్రే బిక్షపతి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామకష్ణ, రెహమాన్, సి.రాజు, ఎన్ సత్యా, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వుట్కూరి ప్రణీత్ గౌడ్, బాషబోయిన సంతోష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థి ప్రతినిదులు పాల్గొన్నారు.

పోలీసు తనిఖీల్లో నగదు, బతుకమ్మ చీరెలు లభ్యం

- రూ.8.21 లక్షల నగదు, 23 చీరెలు స్వాధీనం
- ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగింత, కొత్తపపల్లి సర్పంచ్‌పై కేసు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హసన్‌పర్తి పోలీసుస్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి పోలీసు సిబ్బందితో కలిసి తనికీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.8.21 లక్షల నగదుతో పా టు 23 బతుకమ్మ చీరెలను సీజ్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళుతున్న ప్రత్తివ్యాపారుల వద్దతీసుకున్న నగదుకు సరియైన ఆధారాలు ఉంటే తప్పకుండా తిరిగి చెల్లించేందుకు ఎన్నికల త్రీమెన్ కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. అలాగే ఎన్నికల నియమావళిని అతిక్రమించి ఇంట్లో నిలువ ఉంచుకున్న కొత్తపల్లి సర్పంచ్ శ్రీలతరామరాజుపై కేసు నమోదు చేసుకొని వారి ఇంట్లో లభించిన 23 బతుకమ్మ చీరెలను స్వాధీనం చేసుకొని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు సర్పంచ్ శ్రీలతరామరాజుపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

సద్దుల బతుకమ్మకు నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్ల కోసం కార్పోరేషన్ నుంచి రూ.2 కోట్ల నిధులు కేటాయించాలని 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ డిమాండ్ చేశారు. గ్రేటర్ 66వ డివిజన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి సుమారు రూ.2 కోట్ల నిధులు వెచ్చించి టెండర్ల ద్వారా డివిజన్‌లో సద్దుల బతుకమ్మకు లైటింగ్ ఏర్పాటు చేసేవారన్నారు. ఇప్పుడు కేవలం హిందువుల పండుగలను టార్గెట్ చేసి నిధులు కేటాయించకుండా ఎలక్షన్ కోడ్ అనే కుంటి సాకుతోటి నిధులు కేటాయించక పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మహిళా సోదరీ, సోదరీమణుల సౌకర్యం కొరకు తక్షణమే నిధులు మంజూరు చేసి సద్దుల బతుకమ్మకు గతంలో లైటింగ్ ఏర్పాటు చేసినట్లుగానే ఇప్పుడు కూడా ఏర్పాటు చేయాలని కమిషనర్, మేయర్‌ని కోరారు. మొత్తం అన్ని డివిజన్ల మహిళల సౌకర్యార్థం తక్షణమే టెండర్లను పిలిచి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, రాష్ట్రనాయకుడు మారపల్లి రాంచంద్రారెడ్డి, మట్టెడ సుమన్, కుంబార్‌కార్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీను మరణం పార్టీకి తీరని లోటు : కొండేటి



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీజేపీ నాయకుడు గుండమీది శ్రీను మరణం పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం బస్టాండులో బీజేపీ నాయకుడు స్వర్గీయ గుండమీది శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, మార్తినేని ధర్మారావు, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ చేతుల మీదుగా కార్పొరేషన్ కార్మికులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ముందుగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అహర్నిషలు ఆరాటపడే వ్యక్తి, కమీట్మెంట్ గల నాయకుడు సిద్ధాంతం కల్గిన వ్యక్తి శ్రీను అని అన్నారు. శ్రీను లాంటి నాయకుడు లేని పార్టీని ఊహించలేకపోతున్నామన్నారు. క్రమశిక్షణకి మరోపేరు బీజేపి సోదరులని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారపెల్లి రాంచంద్రారెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గంఇంచార్జ్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, వరంగల్ పార్లమెంటు కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, యువ మోర్చ అధ్యక్షులు తీగల భరత్‌గౌడ్, నాయకులు సిద్ధం నరేష్, మండల/డివిజన్ అధ్యక్షులు యువమోర్చ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వదేశి ఉత్పత్తుల వాడకంతోనే దేశ ఆర్థిక పురోభివృద్ధి

- జాతీయ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ డైరెక్టర్ మనోజ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

స్వదేశి ఉత్పత్తుల వాడ కంతోనే దేశ ఆర్థిక పురోభివృ ద్ధి సాధ్యమని జా తీయ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ లంక మనోజ్ అ న్నారు. మండలంలోని అనం తసాగర్ సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఖాదీ మహోత్సవ్ వేడుకలను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.రాజశ్రీరెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ స్వదేశి ఉత్పత్తుల వాడకాన్ని పెంచేందుకు కృషి చేయాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. విదేశి ఉత్పత్తుల వాడకం వల్ల దేశానికి ఆర్థిక నష్టం పెరుగుతుందన్నారు. సమాజాభివృద్ధికి తోడ్పాటునందించే పరిశ్రమలను నెలకొల్పి ఉన్నతమైన పారిశ్రామిక వేత్తలుగా మారాలని విద్యార్థినీలను కోరారు. కేవీఐసీ ద్వారా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ, ఖాదీ తరహా పరిశ్రమ లకు అందించే పథకాలను, రాయితీలను గురించి, ఖాదీ మహోత్సవ్ ఆవశ్యతను వివరించారు. అనంతరం ఖాదీ మహోత్సవ ప్రతిజ్ఞ చేయించి సర్టిఫికెట్లను ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో కేవీఐసీ స్టేట్ నోడల్ ఆఫీసర్ సంజీవ్‌రావు, జిల్లా నోడల్ ఆఫీసర్ రాజేష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ కుమారస్వామి, విభాగాధిపతులు డాక్టర్ ఇ.సుదర్శన్, డాక్టర్ కె.మహెందర్, కోఆర్డినేటర్ మూల రాము పాల్గొన్నారు.



ఈవీఎం నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్వినితానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల విధుల్లో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్‌ల నిర్వహణపై అధికారులు, సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై శిక్షణ నిర్వహించడం జరిగిందని అన్నారు.బుధవారం డి ఆర్ డి ఏ సమావేశ హాలులో రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు , మాస్టర్ ట్రైనర్ లు, ఈవీఎంల మేనేజ్మెంట్ పై మాస్టర్ ట్రైనర్ శిక్షణ ఇచ్చారు.ఈవీఎంల నిర్వహణ ఏ విధంగా చేయాలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ ప్రారంభం అయ్యే ముందు పూర్తి అయిన తర్వాత చేయాల్సిన పనుల పై డెమో శిక్షణ ఇచ్చారు.బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ మిషన్‌ల అను సంధానం, కమిషనింగ్, పోలింగ్ పూర్తయ్యాక సీల్‌చేసే పద్ధతిని శిక్షణలో భాగంగా వివరించారు. ఈవీఎం నిర్వహణలో తరచుగా వచ్చే సందేహాలను నివత్తి చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం నిర్వహణపై భారత ఎన్నికల సంఘం మార్గదర్శ కాలను వివరించారు.ఈవీఎంల నిర్వహణ పకడ్బందీగా చేపట్టడంలో సెక్టార్ అధికారులు, పోలింగ్ ప్రిసైడింగ్ ఆఫీసర్ ల పాత్ర కీలకం అన్నారు. ఈవీఎంల నిర్వహణపై సెక్టార్ అధికారులు ప్రిసైడింగ్ ఆఫీసర్, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్ అధికారులకు శిక్షణ ఇవ్వను న్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం నిర్వహణ చేపట్టి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు.ఈ శిక్షణ కార్యక్రమంలో నర్సంపేట రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కష్ణవేణి , డి ఆర్ డి ఏ పి డి సంపత్ రావు జిల్లా ఎన్నికల నోడల్ అధికారి బాలకష్ణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

'ఏకశిల' కళాశాలలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పోచంమైదాన్‌లోని ఏకశిలా మహిళ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఆడపడుచుల విశిష్ట పండుగైన బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. బుధవారం విద్యార్థినులు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి సుందరంగా అలంకరించి కళాశాల ఆవరణంలో బతుకమ్మ ఆటను చప్పట్లతో సాంప్రదాయ ఉయ్యాల పాటలు ఆలపిస్తూ విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను ఆనోందోత్సాహల మధ్య ప్రారంబించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను దాని నేపథ్యాన్ని వివిధ రకాల పూలను వాటి వినియోగం వెనుక ఉన్న విశిష్టతను ఆరోగ్య విషయాలను వివరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు ఉమా, సుష్మా, అనూష, స్వాతి, స్పందన విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-మట్టెవాడ

సద్దుల బతుకమ్మ దసరా పండుగల సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మహానగర పలక సంస్థ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట చెరువు వద్ద ముమ్మరంగా పనులు కొనసాగుతున్నాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సు చెరువులో వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువులో వేసిన వినాయక విగ్రహాలు సరిగా మునిగిపోనందున బతుకమ్మల నిమజ్జనం అమ్మవారి ప్రతిమల నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తకుండా ఉరుసు గుట్టచెరువు వద్ద జెసిబితో చెత్తతొలగింపును దగ్గరుండి పర్యవేక్షించారు.

ఉత్సవాల ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

బతుకమ్మ, దసరా ఉత్సవాలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయుటకు జిల్లా కలెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్ విజ్ఞప్తి చేశారు. 21వ డివిజన్ ఎల్బీనగర్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో హరిశంకర్ మాట్లాడారు. సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి గడల కుమార్ యాదవ్, మేఘ రాజ్, సుమన్, అపురూప రజనీష్ పాల్గొన్నారు.

బతుకమ్మకు సకల ఏర్పాట్లు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆడపడుచులు తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆడుకునే సద్దుల బతుకమ్మకు సకల ఏర్పాట్లను చేశామని తిరుమలగిరి సర్పంచ్ మనోహర్ తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో బతుకమ్మ గడ్డను, రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను డోజర్ తో తొలగించి విద్యుత్ దీపాలను అలంకరించారు.నీరుకుళ్ళ లో అర్షం బలరాం,చౌళ్లపల్లి లో కంచ రవికుమార్,ఆత్మకూర్ లో రాష్ట్ర ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు గ్రహీత సర్పంచ్ పర్వతగిరి రాజు, కొత్తగట్టులో సర్పంచ్ బోళ్ల నరేష్, గూడెప్పాడ్ లో బీరం శ్రీలత రామకష్ణారెడ్డి, అక్కంపేట లో ఎన్కతాళ్ళ విజయ అంశాల్ రెడ్డి, తోపాటు పలు గ్రామాల్లో సర్పంచులు బతుకమ్మ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.

నగదు రహిత విద్యుత్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని దామెర, ఊరుగొండ, పసరుగొండ ,తక్కలపాడు గ్రామాలలో ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఇకనుండి బిల్లులను డిజిటల్ లేక ఆన్లైన్ లో చెల్లించే విధంగా వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏడిఈ దేవేందర్, పి శ్రీనివాస్ ,స్థానిక సహాయ ఇంజనీర్ గుర్రం రమేష్, సహాయ ఇంజనీర్ చందన, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల హక్కుకై బతుకమ్మ స్ఫూర్తితో పోరాడాలి

- ప్రభుత్వ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు



నవతెలంగాణ-మట్టెవాడ

పోరుగడ్డ ఓరుగల్లులో ఆడబిడ్డలు ఘనంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగ స్ఫూర్తితో మహిళల హక్కులపై పోరాడాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ పిలుపునిచ్చారు. రంగశాయిపేట జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించరూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం, అనే నినాదంతో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా మహిళల ఉద్యమించాలని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం రాజుల నిరంకుశ పాల నకు వ్యతిరేకంగా భూస్వాములు పెత్తందారులు దొరలకు వ్యతిరేకంగా మహిళలం దరూ ఉద్యమించి బతుకవమ్మ, బతుకమ్మ అంటూ పాటలు పాడుతూ పోలీసు రజాకారులను తరిమికొట్టినటువంటి చరిత్ర మహిళలకు ఉన్నదనీ, ఈనాడు సమాజంలో కేంద్ర ప్రభుత్వం బేటిబచావో, బేటి పడావో ఆడపిల్లను రక్షించుకుందాం ఆడపిల్లను చదివించుకుందాం. అని మోడీ ప్రభుత్వం చెప్పినప్పటికీ మహిళలపై జరుగుతున్న దాడులకు కనీసం చీమకుట్టినట్లుగా వ్యవహరిస్తున్నటువంటి సందర్భం ఉన్నదనీ, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ మహిళలకు అన్యాయం జరగకూడదని షీ టీమ్స్‌ను తీసుకొచ్చారు కానీ ఇప్పటివరకు అది ఆచరణలో లేకుండా పోయిందనీ అంతకంతకు మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయనీ అన్నారు. మహిళలపై వివక్షత చూపుతూనే ఉన్నారు కాబట్టి ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ధోరణి మానుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, రామ్ చరణ్, సాదిక్, జగన్, అనూష, శైనాజ, ప్రియా, మానస, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధిహామీ' సిబ్బందికి జరిమానా



నవతెలంగాణ-ఆత్మకూర్

ఉపాధిహామీ పథకంలో అవకతవకలకు బాధ్యులైన సిబ్బందికి డీఆర్‌డీఓ ఆకవరం శ్రీనివాస్‌కుమార్ జరిమానా విధించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ ర్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బుధవారం సోషల్ ఆడిట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుగా కాగా శాట్ సిబ్బంది ప్రజా వేదిక నివేదికను వినిపించారు. 2022-23 ఆర్థిక సంవత్సరమునకు గాను రూ.4,41,99,264 కోట్ల పనులను ఎస్ఆర్‌పి నర్సయ్య ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం 12 రోజులపాటు గ్రామాలలో పరిశీలించి చివరి రోజైన మండల స్థాయిలో ఇన్‌హౌస్ ద్వారా డిఆర్‌డిఓ సమక్షంలో సంబంధించిన సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్ సమక్షంలో మండలంలోని అన్ని గ్రామాల ఉపాధి హామీ పనుల రికార్డులను పరిశీలించగా తిరుమలగిరి,కామారం, లింగమడుగుపల్లి గ్రామాల్లో తప్పుడు కొలతలు చేయడం వల్ల ఎక్కువ నిధులు పోయాయని నిధులు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణకు వచ్చామన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీధర్,సురేష్ ల నుండి 10530 రూపాయలు, ఎస్టిమేట్ అధికారి రాము నుండి రూ.1581, పంచాయతీరాజ్ ఏ.ఈ లత నుండి 1000 రూపాయలు రికవరీ చేస్తున్నామని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది కూలీలను ఎక్కువగా పెంచి ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ఎవరు కూడా పనులు లేక ఇబ్బంది పడవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలీలు చేసిన పనిలో కొలతలు సరిగా తీసుకుని వారు నష్టపోకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సమావేశంలో ఏపీవో రాజిరెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శులు, అధికారులు నాగరాజు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మెడికేర్ ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ పరిధి హంటర్ రోడ్డు మెడికేర్ జనరల్ ఆసుపత్రి ఫాదర్ కొలంబో వైద్య కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. 6వ రోజు బుధవారం ఆసుపత్రి, కాలేజీ ఆవరణలో మెడికల్ విద్యార్థినీలు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తయారు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బిల్ల మహెందర్‌రెడ్డి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మన సంస్కృతిని ప్రపంచదేశాలకు, భావితరాలకు మార్గదర్శకంగా నిలిచేందుకు యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు ఫాదర్ జి.చిన్నప్పరెడ్డి,



ఫాదర్ తరుణ్, డాక్టర్లు, ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరం విద్యార్థినీలు పాల్గొన్నారు.

బిజినెస్

విప్రోకు రూ.2,667 కోట్ల లాభాలు



- క్యూ2లో 5,015 మంది ఉద్యోగుల తగ్గుదల

బెంగళూరు : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో దిగ్గజ ఐటీ కంపెనీ విప్రో నికర లాభాలు స్వల్పంగా పెరిగి రూ.2,667 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.2,649 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ2లో కంపెనీ రెవెన్యూ 0.1 శాతం తగ్గి రూ.22,520 కోట్లుగా చోటు చేసుకుందని ఆ కంపెనీ బుధవారం బీఎస్ఈ ఫైలింగ్‌లో తెలిపింది. 'మార్కెట్‌లో సూక్ష్మ పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రగతిని కనబర్చాము. గడిచిన త్రైమాసికంలో 100 మిలియన్ డాలర్ల పైగా విలువ కలిగిన 22 ఎకౌంట్లను పొందాం. 2020-21తో పోల్చితే ఇది రెట్టింపు. గడిచిన తొమ్మిది నెలల్లో 1.3 బిలియన్ డాలర్ల విలువ చేసే పెద్ద కాంట్రాక్టును పొందాము' అని విప్రో సీఈఓ తియెరి డెలపోర్టీ పేర్కొన్నారు. గడిచిన జులై- సెప్టెంబర్ కాలంలో విప్రో ఉద్యోగుల్లో 5,015 మంది తగ్గారు. దీంతో వరుసగా నాలుగో త్రైమాసికంలో నికర ఉద్యోగుల్లో తగ్గుదల చోటు చేసుకున్నట్లయ్యింది. బెంగళూరు కేంద్రంగా పని చేస్తోన్న ఈ ఐటీ దిగ్గజంలో ప్రస్తుతం 2,44,707 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ప్రస్తుత అక్టోబర్ - డిసెంబర్ త్రైమాసకంలో ఐటి సర్వీసుల నుంచి 2,617 -2,672 మిలియన్ డాలర్ల వ్యాపారం జరగొచ్చని అంచనా వేసింది. బుధవారం బిఎస్ఇలో విప్రో షేర్ విలువ 0.94 శాతం తగ్గి రూ.407.40 వద్ద ముగిసింది.

రాణించిన ఇండుస్‌ఇండ్ బ్యాంక్

హైదరాబాద్ : ప్రయివేటు రంగంలోని ఇండుస్‌ఇండ్ బ్యాంక్ 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 22 శాతం వృద్ధితో రూ.2,202 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,805.28 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 18 శాతం పెరిగి రూ.5,077 కోట్లకు చేరడం, ఇతర ఆదాయం 13.5 శాతం వృద్ధితో రూ.2,281.9 కోట్లుగా నమోదయ్యింది. ఈ రెండు అంశాలు బ్యాంక్ మెరుగైన ఫలితాలకు ప్రధాన మద్దతును అందించాయి. సెప్టెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.93 శాతంగా, నికర ఎన్‌పిఎలు 0.57 శాతంగా నమోదయ్యాయి.

మాస్టర్ స్ట్రోక్ అనే ఆకర్షణీయ ప్రచారాన్ని ప్రారంభించిన రజనీ గంధ

నవతెలంగాణ - హైదరాబాద్

కళ, క్రికెట్ను ప్రధానాంశంగా ఉంచుతూ రజనీ గంధ మాస్టర్ స్ట్రోక్ అనే ఆకర్షణీయ ప్రచారాన్ని రజనీగంధ ప్రారం భించింది. ఈ ప్రచారం అధికారిక పోర్టల్ అయిన మాస్టర్ స్ట్రోక్.రజినిగంధ. కమ్ లో అందుబాటులో ఉంది. అదే సమయంలో వివిధ వినియోగదారుల ఎంగేజ్ మెంట్ ఛానెల్లలో ప్రచారం చేయబడింది. రజనిగంధతో సన్నిహిత భాగస్వామ్యంతో మైండెషేర్ ఈ ప్రచారాన్ని అభివృద్ధి చేస్తోంది. ఈ సందర్భంగా మౌత్ ఫ్రెషనర్ డివిజన్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సుశాంత్ మాట్లాడుతూ... రజనీగంధ బ్రాండ్ కింద తమ నవతరం ఏఐ ఆధారిత ప్రచార కార్యక్రమం రజినిగంధ మాస్టర్ స్ట్రోక్ని ఆవిష్కరించడానికి తాము సంతోషిస్తున్నామన్నారు. తాము సృజనాత్మకత, సాంకేతిక "త శక్తిని విశ్వసిస్తామన్నారు. మైండేషేర్, సౌత్ ఏషియా సీఈఓ అమిన్ లఖానీ మాట్లాడుతూ... రజినిగంధ మాస్టర్ స్ట్రోక్ ప్రచారంలో సాంకేతికత, కళ, క్రికెట్ను విలీనం చేయడంలో రజనీగంధతో భాగస్వామ్యం కావడానికి తాము సంతోషిస్తున్నామన్నారు. సృజనాత్మకతను పెంపొందించే సాంకేతికత శక్తిపై తమ నమ్మకానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. తాము క్రీడలు, ఏఐల ఈ వినూత్న ఎమ్మేళనంలో మార్గనిర్దేశం చేస్తున్నందుకు గర్వ పడుతున్నామన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో నుంచి కొత్త ఉత్పత్తులు, సర్వీస్ అప్‌గ్రేడ్‌లు విడుదల

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ ప్రయివేటు రంగ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఆరోగ్య బీమాను సరసమైన ధరలో, మరింత సౌకర్యంగా అందుబాటులోకి తీసుకువచ్చేం దుకు ఆరోగ్య బీమా ఉత్పత్తులు, సేవలలో సరికొత్త పరిష్కరణల శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చింది. భారత పౌరుల అభివృద్ధి చెందుతున్న అవసరాలు, ఆకాంక్షలను పరిష్కరించేందుకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ ఆరోగ్య పరిష్కారాలు, సేవలు, భారతదేశ ఆరోగ్య బీమా రంగంలో సౌలభ్యం అందుబాటును మరింత మెరుగుపరచను న్నాయి. భారతదేశం వ్యాప్తంగా పెరిగిపోతున్న ఆరోగ్య సంరక్షణ వ్యయం, ఇటీవలి కొవిడ్ మహమ్మారితో నెలకొన్న ఆరోగ్య సంబంధిత అనిశ్చితితో, సమగ్ర ఆరోగ్య బీమా కవరేజీలను కలిగి ఉండటం, రక్షణ పొందడం ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరంగా మారింది. ఈ నేపథ్యంలో, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో కొత్త ఉత్పత్తులు, సేవల శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది ఆరోగ్య బీమా రంగంలో కొత్త కోణాన్ని ప్రారంభించి, వినియోగదారు లకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను ఎక్కువగా అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ తన ప్రస్తుత ఆప్టిమా సెక్యూర్ ఉత్పత్తికి కీలకమైన అప్‌గ్రేడ్‌లను ప్రారంభించగా, ఇది భారతదేశంలోని ఆరోగ్య బీమా సేవలు అందుకునే వినియోగదారులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉత్పత్తులలో ఒకటిగా కూడా ఉంది. కంపెనీ కొత్త సర్వీస్ అప్‌గ్రేడ్‌లను కూడా ప్రవేశపెట్టగా, ఇది వినియోగదారులకు నగదు చెల్లించకుండానే ఆసుపత్రిలో చేరే సమయంలో ఎదుర్కొనే కీలక సమస్యలను పరిష్కరిస్తుంది. తద్వారా వినియోగదారులకు మరింత సౌకర్యాన్ని అందిస్తుంది.

డాక్టర్ శ్యామ్ భట్‌తో చేతులు కలిపిన కోసం డెలివరూ

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, హైదరాబాద్‌లోని దాని అత్యాధునిక సాంకేతిక విభాగమైన ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ (ఐడీసీ)లో ఆరోగ్యాన్ని, స్థిరత్వంను డెలివరూ రేకెత్తించింది. విఖ్యాత సైక్రియాట్రిస్టు (మనోరోగ వైద్యుడు), డాక్టర్ శ్యామ్ భట్ నేతృత్వంలో, ఈ సాధికారత సమావేశం ఉద్యోగుల పూర్తి సామర్థ్యాన్ని వెలికి తీసే రీతిలో ఆహ్లాదకరమైన పని వాతావరణాన్ని పెంపొందించడంలో డెలివరూ యొక్క అచంచలమైన అంకితభావానికి అద్దం పడుతుంది. ఈ సమావేశాన్ని డాక్టర్ భట్ ఆకట్టుకునే రీతిలో తన ప్రారంభ ప్రసంగంతో ప్రారంభించారు. తరువాత ఫైర్‌సైడ్ చాట్‌లో మాట్లాడుతూ.. ఒత్తిడిని నిర్వహించడం, పని-జీవిత సమతుల్యతను మెరుగుపరచడం, సానుకూల పని వాతావరణాన్ని పెంపొందించడంపై లోతైన పరిజ్ఞానం మరియు నైపుణ్యాన్ని పంచుకున్నారు. ఈ సమావేశం ప్రాక్టికల్ మెడిటేషన్ రౌండ్‌తో ముగిసింది, దాని తర్వాత ఇంటరాక్టివ్ క్యూ&ఎ, జరిగింది హాజరైనవారు డాక్టర్ శ్యామ్ భట్ ను నేరుగా ప్రశ్నించటానికి అనుమతించింది.

ఎల్‌జీ ప్రచార విజేత ఎంపిక

హైదరాబాద్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ ఎల్‌జీ తన 'ఇండియా కా సెలబ్రేషన్' ప్రచారంలో ఎంపికైన విజేతను ప్రకటించింది. హైదరాబాద్‌కు చెందిన షేక్ సలవుద్దీన్ సెప్టెంబర్ 16న రిఫ్రిజిరేటర్‌ను కొనుగోలు చేసి ఎల్‌జీ డ్రీమ్ హోమ్ ప్యాకేజీ విజేతగా నిలిచారని ఎల్‌జీ ఇండియా ప్రతినిధులు కె శశి కిరణ్ రావు, జీవన్ కొమ్మినేని తెలిపారు. దీపావళి పండగ సందర్భంగా నవంబర్ 12 వరకు తమ ఉత్పత్తులను కొనుగోలు చేసి డ్రీమ్ హోమ్ ప్యాకేజీని గెలుచుకోవచ్చని పేర్కొన్నారు.


ధరాఘాతం...?

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ద్రవ్యోల్బణం ప్రభావం ఎంత?

న్యూఢిల్లీ : అధిక ధరల ధాటికి ప్రజానీకం విలవిలలాడటం సహజం. కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితి ఇది. అయితే, అధిక ధరల అంశంపై ఎన్నికల వేళ ప్రజానీకం ఎలా స్పందిస్తారన్నదే ఆసక్తిదాయకం. ఈ ఏడాది మే నెలలో జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు అధిక ధరల అంశం కూడా కారణమన్న సంగతి తెలిసిందే. గ్యాస్ సిలిండర్ ధర ఆ రాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపింది.

ఇదొక్కటే కాదు, దేశ చరిత్రలో ఇటువంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఉల్లిపాయ ధరలు చుక్కలు దాటడంతో 1998 ఎన్నికల్లో అప్పటి బీజేపీ ప్రభుత్వం గద్దెదిగాల్సి వచ్చింది. తాజాగా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరుగుతుండటంతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న ద్రవ్యోల్బణం అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. అసలు ఏ రాష్ట్రంలో ఎంత ద్రవ్యోల్బణం ఉంది?

అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మిజోరంలలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ద్రవ్యోల్బణం ఉంది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలూ దీనికి కారణం. సెప్టెంబరు నెల గణాంకాల ప్రకారం చత్తీస్‌గఢ్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 1.98 శాతంగా నమోదైంది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఇదే అత్యల్పం. మధ్యప్రదేశ్‌లో 3.67 శాతంగా తెలంగాణలో 5.97 శాతంగా, రాజస్థాన్‌లో 6.53 శాతంగా ద్రవ్యోల్బణం నమోదైంది. మిజోరం గణాంకాలు అందుబాటులో లేవు. ఇండియన్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సీపీఐ) ఆధారిత గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం 5.02 శాతానికి తగ్గింది. ఇటీవల కాలంలో ఇలా ద్రవ్యోల్బణం తగ్గడం ఇది వరుసగా రెండవసారి. కొన్ని నెలల క్రితం వరకు చుక్కలు దాటి పరుగులు తీసిన ఆహార ధాన్యాల ధరలు కొద్ది మేరకు తగ్గుముఖం పట్టడం దీనికి ఒక కారణం. అయినా, ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ, రాజస్థాన్‌లలో ద్రవ్యోల్బణం దేశవ్యాప్త సగటుకన్నా ఎక్కువగానే నమోదుకావడం గమనార్హం.



ఆధారం : కేంద్ర గణాంకాలు, కార్యాక్రమ అమలు మంత్రిత్వ శాఖ

ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా

వినియోగ విధానాలను బట్టి ద్రవ్యోల్బణం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా నమోదవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సరుకుల సరఫరా, డిమాండ్, మౌలిక సదుపాయాలు తదితర అంశాలు కూడా దీనిలో కీలకం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరకు సరుకులు సరఫరా చేసే రాష్ట్రాల్లోనూ ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదు అవుతుంది. ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధిక సబ్సిడీలను ఇస్తే ప్రజలకు ఆ మేరకు ఉపశమనం లభిస్తుంది.

అందువల్ల ఆ రాష్ట్రంలో ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదవుతుంది. అధిక సబ్సిడీలు ఇచ్చే రాష్ట్రాల్లో తక్కువ ద్రవ్యోల్బణం తక్కువగా ఉండటానికి ఇదే కారణం. పెట్రోలియం ఉత్పత్తులపై అధిక పన్నులు విధించే రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంటుంది. సరుకుల రవాణాతోపాటు, ప్రజా రవాణా వ్యవస్థ కూడా పెట్రో ధరలతో ముడిపడి ఉండటమే దీనికి కారణం.

ఎన్నికలపై ప్రభావం...?

కులం, మతం, అధికార పార్టీపై వ్యతిరేకత, నగదు పంపిణీ వంటి అంశాలు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తున్నప్పటికీ అధిక ధరల ప్రభావం కూడా ఎన్నికల ఫలితాలపై గణనీయంగా ఉంటోంది. దీనిని దృష్టిలో ఉంచుకునే కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు నెలవారి ఆర్థిక సాయం వంటి పథకాలను ప్రకటించింది. ఎన్నికల్లో ఆ పార్టీ సాధించిన విజయం వెనుక ఈ పథకాల ప్రభావం గణనీయంగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

దీనిని దృష్టిలో ఉంచుకునే తాజాగా జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ బరిలో ఉన్న పార్టీలు పోటాపోటీగా పథకాలను ప్రకటిస్తున్నాయి. ఓటర్లు ఎటువైపు మొగ్గుతారో వేచి చూడాల్సి ఉంది.

'ఆ' రెండు రాష్ట్రాల్లోనే అధికం...

తాజాగా ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లోనే అధిక ద్రవ్యోల్బణం నమోదైంది. రాజస్థాన్‌లో 6.53 శాతం, తెలంగాణలో 5.97 శాతంగా సెప్టెంబరు నెలలో ద్రవ్యోల్బణం ఉంది. ఈ రెండు రాష్ట్రాల ఆదాయంలో వ్యవసాయ ఉత్పత్తులే కీలకం కావడం గమనార్హం.

అయినప్పటికీ పప్పు ధాన్యాలను ఇతర రాష్ట్రాల నుండి అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రెండు రాష్ట్రాల్లోనూ నెలకొంది. దీనితో పాటు పెట్రో ఉత్పత్తులపై ఈ రెండు రాష్ట్రాలు అధిక పన్నులు వసూలు చేయడంతో రవాణా భారంగా మారింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది.

నవంబర్ 22లోగా అభిప్రాయం చెప్పాలి

- 15లోగా తెలంగాణకు కాపీ ఇవ్వాలి
- గెజిట్ నోటిఫికేషన్‌పై ఏపీ ప్రభుత్వానికి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆదేశం



న్యూఢిల్లీ : నవంబర్ 22లోగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై అభిప్రాయం చెప్పాలని, నవంబర్ 15లోగా తెలంగాణకు కాపీ అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ ఆదేశించింది. ఏపీ అభిప్రాయాలపై స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయడానికి తెలంగాణకు అనుమతించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదంపై జస్టిస్ బ్రిజేష్ కుమార్ (ఛైర్మెన్), జస్టిస్ రామ్ మోహన్ రెడ్డి, జస్టిస్ ఎస్ తలపాత్ర(సభ్యులు)లతో కూడిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ బుధవారం విచారణ ప్రారంభించింది. 2023 అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ చేసిన ప్రొసీడింగ్‌లను 2023 అక్టోబర్ 18 నుంచి 20కు రెండు వారాల పాటు వాయిదా వేయడానికి ఏపీ దాఖలు చేసింది. కానీ ట్రిబ్యునల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్ పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సి ఉందని, అందుకు అవకాశం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను కోరింది. అయితే, ఏపీ అభ్యర్థనను తెలంగాణ ప్రభుత్వం తోసిపుచ్చింది. నీటి పంపకాలపై వెంటనే విచారణ చేపట్టాలని ట్రిబ్యునల్‌ను తెలంగాణ కోరింది. అయితే ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు విచారణను వాయిదా వేసింది.

రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించిన విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన ఆదేశాలు ఇవ్వాలని అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఉన్న కృష్ణా నదీ జలాల పంపకాలపై విచారణ అధికారాలను కేంద్రం నోటిఫై చేసింది.

ఆంధ్రప్రదేశ్ తరపు సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా వాదనలు వినిపిస్తూ 'గెజిట్ నోటిఫికేషన్ ప్రస్తుత రిఫరెన్స్ పరిధిని విస్తరింపజేసే ప్రస్తుత టీఓఆర్‌లను సవరించింది. ఇంకా, గోదావరి నీటి మళ్లింపు కొత్త టీఓఆర్‌లో చేర్చారు. దీన్ని గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ చేస్తుంది. కృష్ణా ట్రిబ్యునల్ కాదు. రెండో అపెక్స్ కౌన్సిల్ మినిట్స్‌పై ఏపీ ఆధారపడి ఉంది" అని పేర్కొన్నారు. గెజిట్ నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో ఆర్టికల్ 32 కింద ఏపీ రిట్ పిటిషన్ దాఖలు చేసిందని ఆయన తెలిపారు. కొత్త గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం తీర్పును కొనసాగించవద్దని అభ్యర్థించారు.

దీనికి సమాధానంగా తెలంగాణ తరపు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ సెక్షన్-89 ప్రొసీడింగ్స్ ప్రకారం షెడ్యూల్ చేయబడిన తుది వాదనలను కొనసాగించడం సరికాదని వాదించారు. తాము చాలా కాలం పాటు వేచి ఉన్నామనీ, చాలా కష్టంతో తాము ఈ కొత్త గెజిట్‌ను పొందగలిగామని తెలిపారు. 811 టీఎంసీల పంపిణీలో జాప్యం, అడాక్ షేరింగ్ ఏర్పాట్లను కొనసాగించాలనే ఉద్దేశ్యంతో, ట్రిబ్యునల్‌కు సూచించిన గోదావరి టీఓఆర్‌పై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న ట్రిబ్యునల్ నవంబర్ 22, 23 తేదీల్లో విచారణ చేపట్టనుంది. నవంబర్ 22లోగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ పై అభిప్రాయం చెప్పాలని, 15లోగా తెలంగాణాకు కాపీ అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏపీ అభిప్రాయాలపై స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయడానికి తెలంగాణకు అనుమతించింది.

పీఎంఓ అధికారినంటూ..

రూ.16 కోట్ల బకాయిలపై బడా ఆస్పత్రికి బెదిరింపులు

- రెండు నెలల క్రితమూ ఒక యూనివర్సిటీకి..
- వడోదర వ్యక్తిపై సీబీఐ కేసు నమోదు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) అధికారిగా నటిస్తూ రూ. 16 కోట్ల బకాయిల విషయంలో ఒక వ్యక్తి ఆస్పత్రిని బెదిరించాడు. దీంతో సీబీఐ ఆయనపై కేసు నమోదు చేసింది. గుజరాత్‌లోని వడోదరలో ఈ ఘటన చోటు చేసుకున్నది.

అధికారులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. వడోదరకు చెందని మాయాంక్ తివారీ.. తాను ప్రభుత్వ సలహాదారు అని చెప్పుకొని తిరుగుతున్నాడు. ఇలా చెప్పుకొని ప్రజలను బెదిరించటం, వివాదాలను పరిష్కరించుకోవటానికి పీఎంఓ ట్యాగ్‌ను ఉపయోగించుకొని కోట్లాది రూపాయలు వివిధ మార్గాల ద్వారా వసూలు చేస్తున్నాడు. ఇండోర్ కేంద్రంగా పని చేసే ఇద్దరు వైద్యులతో రూ. 16.43 కోట్ల వివాదాన్ని సెటిల్ చేసుకో వాలని డాక్టర్ అగర్వాల్స్ మేనేజింగ్ డైరెక్టర్‌ను తివారి బెదిరించాడు. ఈ విషయం కోర్టు వరకు వెళ్లింది. పీఎంఓ ఉన్నతాధికారినంటూ బెదిరింపులకు దిగటం తివారీకి ఇది మొదటి సారేమీ కాదు. ఈ ఏడాది జూన్‌లోనే పీఎంఓ అధికారినంటూ వడోదరలోని ప్రయివేటు యూనివర్సిటీని బెదిరించిన ఘటన చోటు చేసుకోవటం గమనార్హం. అది జరిగి మూడు నెలలు గడవక ముందే తివారీ మరొకసారి ఇదే విధంగా వ్యవహరించి ఎట్టకేలకు దొరికిపోయాడు

కాంగ్రెస్‌పైనే బీజేపీ ఆశలు

రెండోవిడత అభ్యర్థుల ప్రకటనపై ఎదురుచూపులు!

- టిక్కెట్లు రాని అసంతృప్త నేతలకు గాలం వేసేందుకు యత్నం
- అందుకే తొలి జాబితా విడుదలతో జాప్యం
- నేడు బీజేపీ ఎన్నికల కమిటీ మీటింగ్
- రాష్ట్ర సీనియర్ నేతలంతా ఢిల్లీలో పాగా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీపై బీజేపీ కొండంత ఆశ పెట్టుకున్నది. హస్తం పార్టీ రెండో విడత అభ్యర్థుల జాబితా ఎప్పుడెప్పుడు ప్రకటిస్తారా? టిక్కెట్లు రాని అసంతృప్త నేతలు తమ గాలానికి చిక్కకపోతారా? అని గంపెడాశ పెట్టుకున్నది. అందుకే తొలిజాబితా ఇంకా విడుదల చేయడం లేదనీ, స్కీనింగ్, ఎన్నికల కమిటీల మీటింగ్‌లతో జాప్యం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ముఖ్యనేతలతో అయినా తొలి జాబితా విడుదల చేయాలని తీవ్ర ఒత్తిడి వస్తున్నా ఆ పార్టీ నాయకత్వం తర్జనభర్జనలు పడుతున్నది. ఇంటా, బయటా పోరు తీవ్రం అవుతుండటంతో ఆ పార్టీ ముఖ్య నేతలు తలెత్తుకోలేని పరిస్థితి. గురువారం ఢిల్లీలో ఎన్నికల కమిటీ మీటింగ్ కానున్నది. దీంతో ఆశావాహులతో పాటు సీనియర్ నేతలంతా ఢిల్లీలో మకాం వేసి తొలి జాబితా విడుదల చేయాలని అధిష్టానంపై మరింత ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఒకటెండ్రు స్థానాలకు మినహా అభ్యర్థులందర్నీ ప్రకటించి ఎన్నికల ప్రచారంలోకి దిగింది. కాంగ్రెస్ పార్టీ 55 మందితో తొలిజాబితా విడుదల చేసింది. ఇలా ఆ రెండు పార్టీలు దూకుడును ప్రదర్శిస్తుంటే బీజేపీ మాత్రం కుక్కిన పేను వలె గమ్మున ఉంటున్నది. మీటింగ్‌లు, వ్యూహాల పేరుతో కాలయాపన చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా విడుదలైన తర్వాత అసంతృప్త నేతలు తమవైపు వస్తారనే ఆశతో బీజేపీ ఎదురు చూస్తున్నది. తమ పార్టీకి 25 స్థానాల్లో బలమైన అభ్యర్థులున్నారనీ, అందులో కనీసం పది మంది అయినా గెలుస్తారని బీజేపీ నేతలు చెబుతున్నారు. అయితే, వారితోనైనా తొలిజాబితా విడుదల చేస్తారా? అంటే అదీ జరగడం లేదు. కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఇతర ముఖ్య నేతలందరూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని ఆ పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. కానీ, ప్రస్తుతమున్న పరిస్థితుల్లో పోటీచేసి ఓడిపోయామనే పేరు తెచ్చుకోవడం కంటే గమ్ముగా ఉండటమే మంచిదనే ఉద్దేశంతో ఎంపీలు, కొందరు ముఖ్య నేతలు ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సెకండ్ జాబితా విడుదల తర్వాతనే తమ అభ్యర్థుల జాబితాను రిలీజ్ చేస్తే బెటర్ అనే ఆలోచనలో రాష్ట్ర నాయకత్వం ఉన్నట్టు తెలుస్తోంది. అసంతృప్తులను నయానో భయానో తమ పార్టీలో చేర్చుకోవాలని ప్లాన్ చేస్తోంది.

నేడు ఎన్నికల కమిటీ భేటీ

బీజేపీ చెప్పుకుంటున్న ముఖ్యమైన నేతలతో కూడుకున్న తొలి జాబితాపై జాతీయ నాయకత్వం కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగానే ఆ పార్టీ ఎన్నికల కమిటీ గురువారం ఢిల్లీలో భేటీ కానున్నది. దీంతో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డితో పాటు రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాష్ జవదేకర్, రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి సునీల్ బన్సల్, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ఢిల్లీలో మకాం వేశారు. మూడు విడతల్లో తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. పార్టీలోని 35 మంది ముఖ్యనేతలతో తొలిజాబితా విడుదల చేయాలని భావించినా అది పట్టాలెక్కలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి చేరికలు ఉంటాయనే ఆశతో ఆ జాబితాను 25 మంది అభ్యర్థుల లోపునకే కుదించినట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ జాబితాను గురువారం ప్రకటించే అవకాశముందని తెలుస్తున్నది. ఈ జాబితా కూర్పుపైనా ఆ పార్టీలోనే ఇంకా స్పష్టత రాలేదన్న చర్చ కూడా నడుస్తున్నది.

కాశ్మీర్ జర్నలిస్టుకు అవార్డు రద్దు

పూణె ఇన్‌స్టిట్యూట్ నిర్వాకం

- హిందూత్వ రాజకీయ శక్తుల ఒత్తిళ్లతోనే అని ఆరోపణలు
- తప్పుబట్టిన సామాజికవేత్తలు

న్యూఢిల్లీ : పూణేలోని మహారాష్ట్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరల్డ్ పీస్ యూనివర్శిటీ (ఎంఐటీ-డబ్ల్యూపీయూ) నిర్వహిస్తున్న జర్నలిజం స్కూల్ ఏర్పాటు చేసిన మీడియా అవార్డుకు ఎంపికైన కాశ్మీరీ జర్నలిస్ట్ సఫీనా నబీకి అవార్డు రద్దయింది. ఉన్నట్టుండి అవార్డు రద్దు అయిందన్న విషయం తెలియటంతో ఆమె షాక్‌కు గురైంది. అయితే, హిందూత్వ రాజకీయ శక్తుల ఒత్తిళ్ల కారణంగానే ఆమెకు అవార్డు నిరాకరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో బుధవారం జరిగిన అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమంలో సఫీనా అవార్డు అందుకోవాల్సి ఉన్నది. ఇందుకు ఆమె అన్ని ఏర్పాట్లను చేసుకున్నది. అయితే, ఈనెల 16న అవార్డును రద్దు చేస్తున్నట్టు ఆమెకు ఫోన్ కాల్ వచ్చింది. కాగా, ఈ ఘటనపై ఇన్‌స్టిట్యూట్ అధికారులు నోరు మెదపకపోవటం గమనార్హం.

నబీకి చెందిన 'ది హాఫ్ విడోస్ ఆఫ్ కాశ్మీర్' విజేతగా ఎంపిక చేయబడింది. ఇది కాశ్మీర్‌లోని 'సగం వితంతువుల' దీర్ఘకాల దుస్థితిని బయటపెట్టింది. వారు తమ భర్తలు అదృశ్యమైన దశాబ్దాల తర్వాత వారి ఆస్తి హక్కులను నోచుకోలేకపోయారు. ఈ రిపోర్టింగ్‌కు పులిట్జర్ సెంటర్ ఆన్ క్రైసిస్ రిపోర్టింగ్ సహాయం అందించింది. అయితే, ఇన్‌స్టిట్యూట్‌లోని ముగ్గురు సభ్యులు, నలుగురు బయటి సభ్యులతో కూడిన ఏడుగురు సభ్యుల జ్యూరీ డజన్ల కొద్దీ ఎంట్రీల నుంచి ఆమె కథను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అక్టోబర్ 11న ఎంఐటీ-డబ్ల్యూపీయూ ధీరాజ్ సింగ్‌లోని మీడియా కమ్యూనికేషన్ విభాగం డైరెక్టర్ నుంచి ఫోన్ కాల్‌తో పాటు అతని నుంచి ఇమెయిల్ ద్వారా ఆమె అవార్డును గెలుచుకున్నట్టు నబీకి సమాచారం అందింది. అవార్డు ప్రదానోత్సవానికి వెళ్లేందుకు ఇన్‌స్టిట్యూట్ ఏర్పాట్లు చేసిందనీ, అక్టోబర్ 17న తాను పూణే వెళ్లాల్సి ఉన్నదని నబీ చెప్పారు. అయితే, అక్టోబర్ 16 మధ్యాహ్నం తనకు గుర్తు తెలియని ఫ్యాకల్టీ మెంబర్ నుంచి కాల్ వచ్చిందనీ, తన అవార్డు రద్దు చేయబడిందని చెప్పినట్టు ఆమె తెలిపారు. వాస్తవాలను బయటి ప్రపంచానికి చూపెట్టిన నబీ నివేదిక విషయంలో హిందూత్వ శక్తులు కుట్రలు పన్నాయనీ, అందుకే అవార్డును అర్ధాంతరంగా రద్దయ్యేలా చేశాయని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్సిటీ తీరును తప్పుబడుతున్నారు.

శ్రీజ డెయిరీ సంస్థకు అంతర్జాతీయ అవార్డు

హైదరాబాద్ : చికాగోలో జరుగుతున్న ప్రపంచ పాడిపరిశ్రమ సదస్సులో మహిళా డెయిరీ సంస్థ శ్రీజ అంతర్జాతీయ అవార్డు దక్కినట్టు ఆ సంస్థ తెలిపింది. పాడి పరిశ్రమ రంగంలో మహిళా సాధికారతలో ఆవిష్కరణకు గానూ అవార్డును అందుకున్నట్లు పేర్కొంది. దాదాపు 1.20 లక్షల మంది మహిళా పాడి రైతుల తరపున ఈ అవార్డును స్వీకరించినట్లు శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జయతీర్థా చారి పేర్కొన్నారు. ఈ సంస్థ తిరుపతి కేంద్రంగా పని చేస్తోంది. దేశంలోని మహిళా పాడి రైతులకు, సంస్థకు ఈ గౌరవం లభించడం గర్వించదగ్గ విషయమని శ్రీజ ఛైర్‌పర్సన్ కె శ్రీదేవి పేర్కొన్నారు. తమ సంస్థ ఎపి, తెలంగాణ, తమిళనాడులోని 11 జిల్లాల్లో విస్తరించి ఉందన్నారు.

ముంచుకొస్తున్న జల సంక్షోభం

రక్షిత నీటి లభ్యత తగ్గడమే కారణమన్న డబ్ల్యూడబ్ల్యూఎఫ్

న్యూఢిల్లీ : ప్రపంచంలో కోట్లాది మందికి రక్షిత మంచినీరు అందుబాటులో ఉండడం లేదు. సరైన పారిశుధ్య సౌకర్యాలు కూడా కొరవడ్డాయి. ఈ ప్రభావం ఆహార భద్రత, ప్రజల జీవనాధారాలపై పడుతోంది. ఇటీవలి కాలంలో ప్రపంచంలో సంభవించిన విపత్తులలో మూడో వంతు విపత్తులకు నీరే కారణమని 'వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్' (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) సంస్థ డైరెక్టర్ జనరల్ కిర్‌స్టెన్ తెలిపారు. 'అధిక ధరకు చౌక నీరు' పేరిట ఈ సంస్థ ప్రచురించిన ఓ నివేదికలో ఆయన తన అభిప్రాయాలు తెలియజేశారు. మానవ కార్యకలాపాల కారణంగా ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు సవాళ్లు ఎదురవుతున్నాయని ఆ నివేదికలో కిర్‌స్టెన్ తెలియజేశారు. 1970 నుండి ప్రపంచం తన సాగు భూమిలో 70 శాతాన్ని కోల్పోయిందని, రక్షిత నీటిలో జీవించే వన్యప్రాణుల సంఖ్య 83% తగ్గిపోయిందని ఆయన వివరించారు.

ఇది ప్రజలపై కూడా ప్రభావం చూపుతోందని, నీటి కొరత అధికమైందని, ఫలితంగా ఆహార భద్రతకు ముప్పు ఏర్పడిందని తెలిపారు. నదులు, సరస్సులు, ఇతర రక్షిత నీటి వ్యవస్థలు తీవ్రమైన కరువును ఎదుర్కొం టున్నాయని, ఓ వైపు జనాభా పెరుగుతుంటే మరోవైపు వారి ఆహార వనరు అయిన మత్స్య సంపద తరిగిపోతోందని వివరించారు. నీరు కుళాయి నుండి రాదని, అది ప్రకృతి నుండి లభిస్తుందని అందరూ తెలుసుకోవాలని సూచించారు. జల వనరుల కారణంగా ఒనగూడే ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలను నివేదిక విశ్లేషించింది. ప్రపంచంలోని మూడింట రెండు వంతుల నదుల్లో నీటి పారుదల తగ్గుతూ వస్తోందని కిర్‌స్టెన్ ఆందోళన వ్యక్తం చేశారు.

మిరప పంటలలో త్రిప్స్ దాడిని తిప్పికొట్టే ఉత్పత్తులను ఉపయోగించండి: గోద్రెజ్ అగ్రోవెట్

నవతెలంగాణ - వరంగల్

గత సంవత్సరం భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలలో 50-80% మిరప పంటలను ప్రభావితం చేసినది తామర పురుగు (త్రిప్స్). రసం పీల్చే కీటకాల్లో అతి ముఖ్యమైన గ్రూప్‌లలో ఈ త్రిప్స్ ఒకటి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటకలోని మిర్చి రైతులకు సంభావ్య ముప్పుగా ఇది కొనసాగుతోంది. ప్రపంచ మిర్చి ఉత్పత్తిలో భారతదేశం దాదాపు 36% వాటాను కలిగి ఉన్నందున, త్రిప్ పై సమర్థవంతంగా పనిచేసే ఉత్పత్తులను వాడడం ద్వారా పంటను తెగుళ్ల, కీటకాల నుండి రక్షించడం చాలా ముఖ్యం. "ఈ త్రిప్‌లు ప్రధానంగా ఆకుల దిగువ భాగం, పువ్వుల వంటి పునరుత్పత్తి భాగాలు వద్ద ఎక్కువగా కనిపిస్తుంటాయి. మిర్చి పంటను అన్ని రకాల నేలల్లో, వివిధ వాతావరణ పరిస్థితులలో సాగు చేస్తున్నందున, రైతులు తమ పంటల సమర్థవంతమైన నిర్వహణ కోసం పంటకు సంబంధించి వివిధ దశలో త్రిప్స్ యొక్క సంభవం వాటి సంఖ్యను పర్యవేక్షించడం తప్పనిసరి" అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్., క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, సిఇఓ రాజవేలు ఎన్‌కె అన్నారు. ఆయన వెల్లడించే దాని ప్రకారం, మొక్క ఉపరితలాన్ని త్రిప్స్ తినివేస్తాయి, మిరప మొక్క భాగాల నుండి కణ రసాన్ని పీలుస్తాయి. దీని ఫలితంగా పువ్వులు ఎండిపోవడం, వాడిపోవడం వల్ల పంట దిగుబడి తగ్గుతుంది, రైతులు త్రిప్స్‌ను పూర్తి గా ఎదుర్కొనేందుకు సహాయపడే ఉత్పత్తిని సరిగ్గా ఉపయోగించడం చాలా ముఖ్యం.